ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
అనంతపురం
: fb.com/vaartha Digital
Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
25-10-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 263 పేజీలు: 08+4 వెల: 6.50

ప్రపంచంలో నం-1 కానున్న తెలుగుజాతి: సిఎం చంద్రబాబు 2లో

ఎన్డీయే రికార్డు బ్రేక్ విజయం పక్కా: ప్రధాని




## బస్సు దుర్ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని తీవ్ర దిగ్భ్రాంతి

**విజయవాడ,అక్టోబరు 24, ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలు జిల్లాలో ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఘోర ప్రమాదానికి గురైన ఘటన పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో ప్రాణనష్టం జరగడం తనను తీవ్రంగా కలచివేసిందని రాష్ట్రపతి ముర్ము విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ం చారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ విపత్కర సమయంలో నా ఆలోచనంతా బాధిత కుటుంబాల గురించేనని మోడీ అన్నారు. క్షత >>2

# గాఢ నిద్రలోనే బుగ్గి..బుగ్గి


ప్రమాదంలో తగలబడుతున్న బస్సు
పూర్తిగా దగ్ధమై మిగిలిన స్కెలెటిన్

## 19 మంది ప్రయాణికులు సజీవ దహనం

- హైదరాబాద్-బెంగళూరు ప్రైవేటు బస్సుకు కర్నూలు శివారులో మంటలు
- బస్సును ఢీకొని బైక్‌పై వెళ్తున్న మరో వ్యక్తి మృతి
- డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందంటున్న ప్రత్యక్ష సాక్షులు
- ప్రాణాలతో బయటపడిన 22 మంది
- క్షతగాత్రులు తక్షణమే ఆస్పత్రికి తరలింపు
- రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి
- దుబాయ్ నుంచి విడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిస్థితిని సమీక్షించిన ఎపి సిఎం చంద్రబాబు
- తక్షణ సాయం అందించవలసిందిగా అధికారులకు డిసిఎం పవన్ ఆదేశం
- ఆస్ట్రేలియా నుంచి తీవ్ర విచారం ప్రకటించిన మంత్రి లోకేష్


మరణించిన బైకర్

**కర్నూలు, అక్టోబరు 24, ప్రభాతవార్త :** నిర్లక్ష్యం.. మద్యం మత్తు.. అతి వేగం.. కారణం ఏదైనా నిండు ప్రాణాలను నిశీధిలో కలిపేసింది. అందులో అభం శుభం తెలియని చిన్నారుల కూడా ఉన్నారు ఈ దారుణంలో మాంసపు ముద్దలు కూడా మసిబొగ్గుల్లాగా కనిపిస్తున్నాయి. ఆ మసిబొగ్గుల కుప్పలు అయిన వారికి ఆనవాలుగా అప్పగించే పరిస్థితి వచ్చింది. ఈ దారుణానికి కారణం ఓ డ్రైవర్ దుర్మార్గమే. అతివేగంతో బైకర్‌ను చంపి తప్పించుకోబోయి బస్సులోని 19 మంది ప్రాణాలు బలిగొన్నాడు. ఈ దారుణ సంఘటనతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఎన్నో కుటుంబాలు శోక సముద్రంలో మునిగిపోయాయి. మాటలకందని విషాదం ఇది. కాసేపట్లో తెల్లవారు తుందనగా డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా బస్సులో 20మంది జీవితాలు తెల్లవారి పోయాయి. కర్నూలు నగర శివారులోని చిన్నటేకూరు గ్రామ సమీపంలోని నాయకల్లు దగ్గర ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఘోర అగ్ని ప్రమాదానికి గురైంది. బైక్‌ను ఢీకొన్న బస్సులో >>2

## మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా - సిఎం చంద్రబాబు



**కర్నూలు, అక్టోబరు 24, ప్రభాతవార్త :** కర్నూలు సమీపంలో జరిగిన బస్సు ప్రమాదంపై ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వ హించారు. ఈ సమావేశంలో రవాణా శాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఉన్న తాధికారులు, ఇతర రాష్ట్రాల >>2

## దుర్ఘటనలో మరణించిన వారు..

**కర్నూలు, అక్టోబరు 24, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వి.కావేరి ట్రావెల్స్ బస్సు కర్నూలు శివారు చిన్నటేకూరులో జాతీయ రహదారి 44 పై అగ్ని ప్రమాదానికి గురైంది... బస్సు ప్రయాణికుల జాబితా.. అశ్విన్‌రెడ్డి(36), జి.ధాత్రి(27), కీర్తి(30) పంకజ్(28), యువన్ శంకర్‌రాజు(22) తరుణ్(27), ఆకాశ్(31), గిరిరావు(48), బున సాయి(33), గణేశ్(30), జయంత్ పుష్వాహ్(27) పిల్వామిన్ బేబి(64), కిశోర్ కుమార్(41) రమేష్, అతని ముగ్గురు కుటుంబ సభ్యులు రమేష్(30), అనూష(22), మహ్మద్ ఖైజర్(51), దీపక్ కుమార్ 24 అన్డోజ్ నవీన్‌కుమార్(26), ప్రశాంత్(32) ఎం.సత్యనారాయణ(28), మేఘనాథ్(25) వేణు గుండ(33), చరిత్(21), చందన మంగ(23) సంధ్యారాణి మంగ(43), గ్లోరియా ఎల్లెస శ్యామ్(28) సూర్య(24) హారిక(30), శ్రీహర్ష(24) శివ(24), శ్రీనివాసరెడ్డి(40), సుబ్రహ్మణ్యం(26) కె.అశోక్(27), ఎం.జి.రామారెడ్డి(50) ఉమాపతి(32), అమృత్ కుమార్(18), వేణుగోపాల్‌రెడ్డి(24).

## మృతుల కుటుంబాలకు 5 లక్షల సాయం: తెలంగాణ సిఎం రేవంత్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు24:** హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద ఘోరప్రమాదానికి గురైన సంఘటనపై తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాం తిని వ్యక్తంచేశారు. ఆంధ్రప్రదేశ్ అధికా రులతో మాట్లాడి అవసరమైన సహాయ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అధికారులను ఆదేశించారు. ఈ ఘటనలో మరణించిన కుటుంబాలకు తీవ్ర సంతాపం తెలిపారు. బస్సు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపిలతో మాట్లాడారు. సహాయక చర్యల కోసం హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలని చెప్పారు. వెంటనే ఘటనా స్థలానికి వెళ్లాలని గద్వాల్ కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు. కర్నూల్ బస్సు ప్రమాదంలో మరణించిన తెలంగాణ పౌరులకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా, గాయపడిన క్షతగాత్రులకు రూ.2 లక్షలు ప్రకటించినట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు నాణ్యమైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

## నిగ్గు తేలుద్దాం.. సిద్ధమా జగన్?



### ప్రైవేటీకరణ ఆరోపణలపై విచారణ కమిటీకి ప్రభుత్వం సిద్ధం

### ప్రభుత్వ నూతన వైద్యకళాశాలల సంక్షోభానికి జగన్ కారణం

### పరిష్కారం కోసమే పిపిపి విధానమన్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**సచివాలయం,అక్టోబరు 24,ప్రభాతవార్త :** పిపిపి కింద 220అదనపు సీట్లు ప్రతి ఏడాది లభిస్తాయి. ఇది 2నూతన కళాశాలల ఏర్పాటుకు సమానం ప్రజలకోసం సమగ్ర సమాచారంతో 12పేజీల కరదీపికను విడుదల చేసిన మంత్రి. ప్రజల తరపున జగన్‌కు 30ప్రశ్నలు సంధించారు. పది నూతన ప్రభుత్వ వైద్య కళాశా లలను కూటమి ప్రభుత్వం ప్రైవేటు వ్యకు_ల చేతులో పెడుతుందంటూ మాజీ ముఖ్యమంత్రి జగనో ్మహనరెడ్డి చేస్తున్న ఆరోపణలపై వైద్య ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్‌యాదవ్ ధీటుగా స్పందించారు. ఈ ఆరోపణలకు సం బంధించి నిజానిజాలు తేల్చేందుకు నిపుణులతో కూడిన ఒక ఉన్నతస్థాయి కమీటిని ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉందని శుక్రవారం మంత్రి వెల్లడించారు. రాష్ట్ర సచివాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ కమిటీ ప్ర భుత్వం చేపట్టనున్న పబ్లిక్,ప్రైవేటు పార్టనర్‌షిప్ విధానం ప్రైవేటీకరణ కిందకి వస్తుందని కానీ, లేక దీనవల్ల ప్రైవేటీకరణ ఫలితాలే సంభ విస్తాయని కానీ నిర్ధారిస్తే కూటమి ప్రభుత్వం తమ నిర ్ణయాన్ని పునఃసమీక్ష చేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కమిటీని ఏర్పాటు చేసేందుకు మాజీ సీఎం ఇద్దరు లేదా ముగ్గురు నిపుణులను త్వర గా సూచించాలని మంత్రి కోరారు. నిర్దిష్ట కాల పరిమితిలో ఈ కమిటీ తమ నివేదికను అందించేలా చర్యలు చేపడతామని తద్వారా ప్రజలకు పిపిపి విధానంలో పది >>2

# పెట్టుబడులకు మరింత ప్రోత్సాహం

**విజయవాడ,అక్టోబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పెట్టుబడిరంగాల వారికి అత్యంత ప్రోత్సా హక వంతమైన వాతావరణం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఆహార భద్రత అంశంపై ఏపీతో కలిసి పనిచేసేందుకు యూఏఈ సంసిద్ధంగా ఉందన్నారు. ఆర్థిక,పారిశ్రామిక,పర్యాటక రంగాల్లో యుఏఈ ఏపీ సహకారం అందించాలన్నారు. కృతిమ మేధో రంగం)ఎఐ)లో ఏపీ కీలక ఫలితాలను సాధించనుందన్నారు. ఈ దిశలో యూఏఈ కలిసి ముందుకు వేస్తుందన్నారు. ఏఐ ఆధారితంగా వివిధ రంగాల్లో అత్యంత ప్రయోజనకర ఫలితాలు ఉబయదేశాలు సాధించవచ్చునన్నారు. శుక్రవారం యూఏఈ ఆర్థిక వ్యవహారాలు, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. యూఏఈ ఆంధ్రప్రదేశ్‌ల మధ్య వాణిజ్య బంధం పెంచుకునే అంశంపై ఇరువురు నేతల మధ్య సుదీర్ఘ చర్చ జరిగింది. ప్రస్తుతం భారత్ యూఏఈ దేశాలు నాలెడ్జ్ ఎకానమీపై దృష్టి పెట్టే అంశంపై నేతలు చర్చించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా పాలన, పౌరసేవలను మరింత మెరుగ్గా అందించే అంశం భేటీలో ప్రస్తావన వచ్చింది, సాంకేతికంగా పౌరసేవలు, పాలనా అంశాల్లోని అత్యుత్తమ విధానాలను ఆర్టీజీఎస్ ద్వారా ఇచ్చిపుచ్చుకునే అంశంపై చర్చించిన యూఏఈ ఆర్థికశాఖ మంత్రి ఏపీ సీఎం చంద్రబాబునాయుడికి వివరించారు. స్టార్టప్‌లు, పరిశోధనా సంస్థలకు నిధులు ఇవ్వటం ద్వారా ఈ ప్రాంతాన్ని నాలెడ్జ్ ఎకానమీగా ప్రోత్సహించే అంశంలో దుబాయ్ సిలికాన్ ఓయాసియా తీసుకున్న చర్యలపైనా సమావే శంలో విశ్లేషణాత్మకంగా చంద్రబాబుకు వివరించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌లో కొత్త ఆవిష్కరణలు, స్టార్టప్‌లను ప్రోత్సహించేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ దుబాయ్ సిలికాన్ ఒయాసియా మధ్య కొత్త భాగస్వామ్యాలను ఏర్పాటు చేసే అంశంపై అంగీకారం కుదిరింది. ఆహార భద్రత అంశంపై ఆంధ్రప్రదేశ్‌తో కలిసి పనిచేసేందుకు, కొత్త అవకాశాలను అన్వేషించే అంశాన్ని యూఏఈ ఆర్థిక వ్యవహారాల మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ ప్రస్తావించారు. లాజిస్టిక్స్, రవాణా, మౌలిక సదుపాయాల రంగాల్లో పెట్టుబడులు, నూతన భాగస్వామ్యాల ఏర్పాటుపై సీఎం చంద్రబాబు, యూఏఈ ఆర్థిక వ్యవహారాల మంత్రి చర్చించారు. ప్రస్తుతం యూఏఈ >>2


దుబాయ్‌లో యుఎఇ ఆర్థిక వ్యవహారాల మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ, సిఎం చంద్రబాబు, యుఎఇ అధికార ప్రముఖులు, ఎపి మంత్రులు

### ఆహారభద్రతపై ఏపితో కలిసి పనిచేసేందుకు యుఎఇ సిద్ధం

### ఆర్థిక, పారిశ్రామిక, పర్యాటక రంగాల్లో ఎపికి యుఎఇ సహకారం: సిఎం చంద్రబాబు

### దుబాయ్‌లో మూడోరోజు ముఖ్యమంత్రి పర్యటన

## 18 మందిపై కేసు కొట్టివేత ఐదుగురిపై నేర నిరూపణ

### జ్యుడీషియల్ కస్టడీకి ఐదుగురు, 27వ తేదీ శిక్ష ఖరారు

### మేయర్ కఠారి అనురాధ దంపతుల హత్య కేసు

**చిత్తూరు, అక్టోబరు 24 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కల్గించిన చిత్తూరు మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త కఠారి మోహన్‌ల హత్య కేసు తుది తీర్పును శుక్ర వారం చిత్తూరు 6వ అదనపు జడ్జి కోర్టు వెలువరించింది. ఈ కేసులో మొత్తం 23 మంది నిందితులు వుండగా వీరిలో ఎ1 నుండి ఎ5 వరకు వున్న నిందితులపై నేరం నిరూపితం కావడంతో వారిని సత్వరం జ్యుడీషియల్ కస్టడీలోకి తీసుకో >>2

# గూగుల్ రాక వెనుక 13 నెలల శ్రమ

### 16 నెలల్లోనే రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు ఆరంభం మాత్రమే

### వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఎపి-2


### మెల్‌బోర్న్‌లో సిఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ రోడ్‌షోలో మంత్రి లోకేష్


సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో మంత్రి లోకేష్, మెల్‌బోర్న్ వ్యాపార రంగ ప్రముఖులు

**విజయవాడ,అక్టోబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ కు గూగుల్ డేటా సెంటర్ రావడం వెనుక 13 నెలల నిరంతర శ్రమ దాగి ఉందని ఏపీ మానవ వనరులశాఖ మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా ఆరో రోజు ఆయన ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులతో మెల్ బోర్న్ లోని గ్రాండ్ హయత్ హోటల్ దిరెసిడెన్సీ హాల్‌లో నిర్వహించిన సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌కు ఆహ్వానించినందుకు ఆస్ట్రేలియా ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. దేశంలో మీ పెట్టు >>2

## బంగాళా ఖాతంలో మరో అల్పపీడనం

### మరో నాలుగు రోజులు వర్షాలు



## 'గ్రేటర్ తిరుపతి'కి అడుగులు!

### నగరపాలక కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం

### 4 మండలాలు, 63 పంచాయతీల విలీనానికి సుముఖత

**తిరుపతి,అక్టోబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయంగా ప్రసిద్ధిచెందిన తిరుపతి నగరాన్ని మున్సిపల్ కార్పొరేషన్ స్థాయి నుండి గ్రేటర్ తిరుపతిగా విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. తిరుపతి నగరంలోని 50 డివిజన్లతో బాటు పరిసరాల్లోని పంచాయతీలు, శ్రీకాళహస్తి, చంద్రగిరి నియోజకవర్గంలోని తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట, ఏర్పేడు నాలుగు మండలాలు 63పంచాయతీలను గ్రేటర్‌తిరుపతిలో విలీనం చేసేందుకు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. శుక్రవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో నగరపాలక మేయర్ డాక్టర్ ఆర్.శిరీష అధ్యక్షతన ఎంఎల్‌సి డాక్టర్ సిపాయిసుబ్రమణ్యం, ఎంపి డాక్టర్ గురుమూర్తి, ఎంఎల్‌ఎ శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్లు ముద్రనారాయణ, ఆర్‌సి మునికృష్ణ, మిగిలిన కూటమిపార్టీల, వైసిపి కార్పొరేటర్లు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ ప్రతిపాదనలు అంగీకరించడంతో గ్రేటర్ దిశగా అడుగులు వేగంగా చర్యలు తీసుకోనున్నారు. ప్రస్తుతం తిరుపతి నగరపాలక జనాభా 4,52,004మంది ఉండగా అదనంగా కలిసే మండలాల జనాభా2,97,545 మందితో 7.50లక్షలమంది జనాభాతో గ్రేటర్ తిరుపతి ఏర్పాటుకానుంది. రేణిగుంట మండలంలోని ఎలమండ్యం, జీపాళెం, కరకంబాడి, రేణిగుంట, వెంకటాపురం, కొత్రమంగళం, తండ్లం, విప్పమానుపట్టెడ, సూరప్పకశం, తూకివాకం, గాజులమండ్యం, గరుడరాజుపల్లి, వెదళ్ళచెరువు, చంద్రగిరిమండలంలోని చంద్రగిరి, తొండవాడ, శానంబట్ల, మిట్టపాళెం, నరసింగాపురం, రెడ్డివారిపల్లి, రామిరెడ్డిపల్లి, కొటాల, ఐతేపల్లి, అగరాల, తిరుపతి రూరల్ >>2

25-10pg2exHMNWJQE.qxd:25-10pg2exHMNWJQE.qxd 25/10/25 12:31 AM Page 1





ఘటనా స్థలంవద్ద పోలీసులతో మాట్లాడుతున్న బాధితులు



బూడిదైన మృతదేహాలను పరిశీలిస్తున్న పోలీసులు

# గాఢ నిద్రలోనే బుగ్గి.. బుగ్గి

>> మంటలు చెలరేగగా.. 19 మంది సజీవ దహన మయ్యారు. బైక్‌పై ఉన్న వ్యక్తితో కలిపి మొత్తం 20 మంది మరణించారు. మరో 22 మంది ప్రయాణికులతో పాటు ఇద్దరు డ్రైవర్లు ఎమర్జెన్సీ డోర్, విండో ద్వారా బతికి బయటపడ్డారు. క్షతగాత్రులకు కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటన రెండు తెలుగు రాష్ట్రాలను కుదిపేసింది. వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రయాణికులు, ఇద్దరు డ్రైవర్లు కలిసి సుమారు 43 మందితో వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు (డిడి 01 ఎన్ 9490) హైదరాబాదు నుంచి బెంగుళూరు బయలుదేరింది. కర్నూలు జిల్లా కేంద్రం దాటిన తర్వాత కల్లూరు మండలం చిన్నటేకూరు ప్రాతంలోని నాయకల్లు ప్రాంతానికి 3 గంటల సమయంలో చేరుకుంది. ప్రయాణికులంతా గాఢ నిద్రలో ఉన్నారు. అదే సమయంలో కర్నూలు నగరంలోని ప్రగతి నగర్‌కు చెందిన శివశంకర్ పల్సర్ ద్విచక్ర వాహనంపై బస్సు ముందు వెళ్తున్నాడు. ఈ క్రమంలో డ్రైవర్ బస్సు ముందు వెళ్తున్న బైక్‌ను ఢీకొట్టాడు. దీంతో బైక్‌పై ఉన్న శివశంకర్ ఎగిరి రోడ్డు పక్కన పడడంతో అక్కడికక్కడే చనిపోయాడు. బైకుకు ఢీకొన్న విషయం గుర్తించిన డ్రైవర్ బస్సు ఆపితే ప్రమాదంపై కేసు అవుతుంది లేదా మరో వివాదం అవుతుంది అనే ఉద్దేశంతో బస్సును ఆపకుండా మరింత వేగంగా ముందుకు వెళ్లాడు. అయితే బైక్‌పై ఉన్న శివశంకర్ మాత్రం రోడ్డు పక్కన పడ్డాడు బైక్ మాత్రం బస్సు కిందికి వెళ్లింది. బైకు దాటి వచ్చామనే ఉద్దేశంతో డ్రైవర్ ముందుకు వెళ్లాడు. సుమారు 300 మీటర్లు వెళ్లిన తర్వాత పెద్ద శబ్దంతో బస్సుకు మంటలు అంటుకున్నాయి. బస్సు బైక్‌ను ఢీకొన్న సమయంలో బైక్ బస్సు కింద ఇరుక్కుపోయింది. అలా కొంత దూరం వెళ్లగానే బైక్ పెట్రోల్ ట్యాంక్ నుంచి మంటలు వ్యాపించడంతో బస్సుకు మంటలు అంటుకున్నట్లు నిపుణులు తేల్చారు. బస్సులో ఉన్న ఫ్యాబ్రిక్ ప్లాస్టిక్ తదితర పలుచని వస్తువుల కారణంగా క్షణాల్లో మంటలు బస్సు అంతా వ్యాపించాయి. అప్పటికే డ్రైవర్ బస్సును ఆపి సహచర డ్రైవర్‌ను నిద్ర లేపాడు. ఇంతలో బస్సులో పొగ అమ్ముకుంది. ప్యాసింజర్ క్యాబిన్ డోర్ తీశారు. కానీ బస్సు మెయిన్ డోర్ ఓపెన్ కాలేదు. అప్పటికే ప్రయాణికుల అరుపులు మొదలయ్యాయి. గందరగోళం నెలకొంది. కొందరు ప్రయాణికులు డ్రైవర్ డోర్ నుండి కిందికి దిగేశారు చాలామంది పెద్ద శబ్దంతో నిద్ర నుంచి తేరుకున్న చూడగా బస్సు మంటల్లో ఉంది. వెంటనే ఎమర్జెన్సీ డోర్ ద్వారా, కిటికీల ద్వారా దాదాపు 22 మంది బస్సులో నుంచి తప్పించుకుని బతికి బయటపడ్డారు. ఇద్దరు డ్రైవర్లు బస్సు దిగి పరారయ్యారు. నిద్రలో ఉన్న వారు మాత్రం బయటకు రాలేకపోవడంతో సజీవ దహనమయ్యారు. 19 మంది బస్సులోనే మంటల్లో కాలిపోయి మరణించారు. బైకర్ కూడా అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు, ఫైర్ సిబ్బంది, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకు న్నారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. ఫైర్ సిబ్బంది బస్సులో మంటలను అదుపు చేశారు. ప్రాణాలతో బస్సు నుంచి బయటపడిన వారిని పోలీసులు కర్నూలు ప్రధాన ఆస్పత్రికి తరలించారు. ఘటన స్థలాన్ని కర్నూలు కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి, కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, కర్నూలు, నంద్యాల ఎంపీలు బస్తిపాటి నాగరాజు, డాక్టర్ బైరెడ్డి శబరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి పరిశీ లించారు. మంటలకు బస్సు మొత్తం పూర్తిగా కాలిపోయింది. అందులోని కాలిపోయిన మృత దేహాలు మాంసపు ముద్దలుగా మారి గుర్తు పట్టడానికి వీలు లేకుండా తయారయ్యాయి. అతికష్టంమీద బస్సుల్లో సజీవ దహనమైన 19 మంది మృతదేహాలను వెలికి తీశారు. ఫోరెన్సిక్ బృందాలు వీటిని బస్సులో నుంచి వెలికితీశాయి. డిఎన్ఎ పరీక్షలు నిర్వహించిన తర్వాత మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగించనున్నారు. బస్సు నుంచి బయటపడి గాయపడిన వారిలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో 12 మంది చేరారు. ఆరుగురు డిశ్చార్జ్ అయ్యారు. మరో ఆరుగురు చికిత్స తీసుకుంటున్నారు. ఈ బస్సు దగ్ధం ఘటనపై ఉల్లిందకొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. రమేష్ అనే ప్రయాణికుడి ఫిర్యాదు మేరకు 125 సీ/ఏ , 106 సీ/1 సెక్షన్ల మేరకు అభియోగాలు నమోదు చేశారు.

## రాష్ట్రపతి, ప్రధాని తీవ్ర దిగ్భ్రాంతి

>> గాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తు న్నానని ప్రధాని మోడీ విచారం వ్యక్తం చేశారు. పిఎం రిలీఫ్ ఫండ్ కింద మృతుల కుటుంబాలకు రూ.2లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50వేల చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు.ఇక, ఈ ఘటనపై ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన ఆయన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలన్నారు.

## 5 గ్రామాలకు రాకపోకలు బంద్

**చేజర్ల (నెల్లూరు), అక్టోబరు 24, ప్రభాతవార్త :** చేజర్ల మండలంలో గతవారం రోజులుగా కురుస్తున్న జోరువానలకు పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. యనమదల,తూర్పు కంభంపాడు మధ్యఉన్న నల్లవాగుపై ఉన్న కాజ్‌వే నీటి ప్రవాహంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. యనమదల తూర్పు కంభంపాడు, కోటి తీర్థం, బిల్లుపాడు, కాకివాయి, గ్రామాల ప్రజలు మండల కేంద్రమైన చేజర్లకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అలాగే గొల్లపల్లి వద్ద ఉన్న పందల వాగుపై పొంగి పొర్లడంతో కాజ్‌వేపై రాకపోకలు స్తంభించాయి.

## 5 లక్షల ఎక్స్‌గ్రేషియా

>> రవాణా శాఖ మంత్రులు మరియు అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు ప్రమాదానికి సంబంధించి సమగ్ర విచారణ జరిపి, మృతుల వివరాలు తక్షణం గుర్తించి కుటుంబాలకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు. గాయపడిన వారికి ఉత్తమ వైద్య సేవలు అందేలా వైద్యశాఖను దిశానిర్దేశం చేశారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై ఫిట్‌నెస్, సేఫ్టీ మరియు పర్మిట్ తనిఖీలు కఠినంగా నిర్వహించాలని రవాణా శాఖకు సిఎం ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాల్లో బస్సుల సాంకేతిక తనిఖీలు తక్షణం చేపట్టాలని సూచించారు. ప్రమాదానికి కారణమైన నిర్లక్ష్యం ఏదైనా తేలితే సంబంధితులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల భద్రతే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత అని సిఎం స్పష్టం చేశారు.

## బస్సు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం: 12 మంది హాస్పిటల్‌కు తరలింపు

కర్నూల్ హాస్పిటల్, అక్టోబరు 24 ప్రభాతవార్త: శుక్రవారం కర్నూల్ హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్ కావేరి ప్రమాద బాధితులను కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగింది దీనికి సంబంధించి కర్నూలు ప్రభుత్వాసుపత్రి సూపరెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు వివరణ కోరగా 12మంది అడ్మిషన్ అయ్యారు. ఆరు మంది అప్పటికప్పుడే డిశ్చార్జ్ అవ్వగా 5 మందిని అడ్మిషన్‌లో ఉన్నారు వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు అని తెలియజేశారు అంతేకాకుండా బస్సులో మరణించిన 19 మందిమృతదేహాల కొరకు మార్చరిరూమ్ దగ్గర అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి 19 ఫ్రీజర్ బాక్స్ లను రెడీ చేసి అన్ని విధాల సంసిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.

## లిక్కరు స్కామ్‌లో నిందితుల బెయిల్ పిటిషన్ కొట్టివేసిన ఎసిబి కోర్టు

**విజయవాడ,అక్టోబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో నిందితులకు ఏసీబీ కోర్టులో ఎదురు దెబ్బ తగిలింది.ఈ కేసులో అరెస్ట్ అయి జైలులో ఉన్న ఏడుగురు నిందితుల బెయిల్ పిటిషన్‌లను ఏసీబీ న్యాయస్థానం కొట్టివేసింది.ఏడుగురు నిందితులు కూడా తమకు బెయిల్ మంజూరు చేయాలని ఏసీబీ కోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై కోర్టులో విచారణ జరిగింది. వాదనల అనంతరం అందరి బెయిల్ పిటిషన్‌లు డిస్మిస్ చేస్తూ ఏసిబి కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.



శుక్రవారం కర్నూలు ఆసుపత్రిలో బస్సు ప్రమాద బాధితులను పరామర్శిస్తున్న మంత్రి అనిత

# బస్సు దుర్ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు

## రాష్ట్ర హోం మంత్రి అనిత

**కర్నూలు, అక్టోబరు 24, ప్రభాతవార్త :** కర్నూలు బస్సు ప్రమాదం దురదృష్టకరం అని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఉన్న వ్యాస్ ఆడిటోరియంలో చిన్నటేకూరు వద్ద జరిగిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనపై హోం శాఖ మంత్రి వర్యులు వంగలపూడి అనిత, రవాణా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా హోం శాఖ మంత్రి మాట్లాడుతూ ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్ హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న సమయంలో తెల్ల వారుజామున 3 గంటల నుండి 3.15 సమయంలో ప్రమాదానికి గురి అవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. ప్రాథమిక సమాచారం మేరకు ఎదురుగా వస్తున్న బైక్ ను ఢీకొని, 15 నుండి 20 మీటర్ల దూరం వరకు అలాగే తీసుకొని వెళ్లడం ద్వారా వచ్చిన స్పార్క్ వల్ల మంటలు చెలరేగి 19 మంది చనిపోవడం జరిగిందన్నారు. అందులో 17 మంది పెద్దవాళ్లు 2 చిన్నపిల్లలు ఉన్నారని, వీరు చనిపోవడం చాలా దురదృష్టకరమైన విషయం అన్నారు. ప్రమాదానికి గల కారణాలను అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముఖ్యమంత్రితో మాట్లాడి ట్రాన్స్‌పోర్ట్, పోలీస్, రెవెన్యూ శాఖలతో కలిపి ఒక హైపవర్ కమిటీ ఏర్పాటు చేసేం దుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా హైవేలో బస్సులు ఎంత వేగంతో వెళ్లాలి అనే ఎస్ఓపి కూడా తయారు చేస్తామన్నారు.

# పెట్టుబడులకు మరింత ప్రోత్సాహం

>> నాన్‌ఆయిల్ ఎకానమీ వైపుగా దృష్టి పెట్టిందని యుఏఈ ఆర్థిక వ్యవహారాల మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ తెలిపారు. ఆర్టిఫి షియల్ ఇంటెలిజెన్స్ పై యూఏఈ 2017లోనే ఓ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసిందని వివరిం చారు. యూఏఈలో 23 బిలియన్ డాలర్ల పెట్టు బడులు భారత్ పెట్టిందని ఇందులో 50 శాతం గత ముడేళ్లలో వచ్చినవేనని యూఏఈలోని డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ ఏ.అమర్నాథ్ తెలి పారు. భారత్‌లోని విద్య వైద్య రంగాల్లో పెట్టుబ డులు పెట్టేందుకు యూఏఈ ఆసక్తి చూపుతోం దన్నారు. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ పార్క్ లోనూ యూఏఈ నుంచి పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని అమర్నాథ్ తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, టీజీ భరత్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దుబా య్‌లోని అంతర్జాతీయ స్థాయి సంస్థలకు అవస రమైన టెక్నాలజీ నిపుణులను అందించేందుకు ఏపీ సిద్ధంగా ఉందని చంద్రబాబు చెప్పారు.

# 'గ్రేటర్ తిరుపతి'కి అడుగులు!

>> మండలంలోని కెసిపేట, దుర్గసముద్రం, అవిలాల, సాయినగర్, లింగేశ్వరనగర్, వేదాంతపురం, తనపల్లి,నల్లమానికాల్వ, చెర్లోపల్లి, తిరుచానూరు, యోగిమల్లవరం, దామినేడు, పాడిపేట, పైడిపల్లి, గొల్లపల్లి, పేరూరు. తుమ్మలగుంట, మంగళం, చిగురువాడ, రామానుజపల్లి, మల్లంగుంట, పాతకాల్వ, సి.మల్లవరం, కాలూరు, వికృతమాల పరిసర ప్రాంతాల గ్రామాలు గ్రేటర్‌తిరుపతిలోకి రానున్నాయి. ఈ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపారు. రానున్న ఆర్థికసంవత్సరంలోపే గ్రేటర్‌తిరుపతి ఏర్పాటుకానుంది. ఇప్పటికే సుమారు వందకోట్లరూపాయలతో కమాండ్ సిటీ సెంటర్,గ్రేటర్ తిరుపతి నగర పాలక సంస్థ కార్యాలయం నిర్మాణం సాగుతోంది. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువై ఉండటం, పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతుండటంతో ఈ అడగులు గ్రేటర్‌వైపు పడటం అభివృద్ధికి శ్రీకారమే.

# 18 మందిపై కేసు కొట్టివేత

>> వాలని కోర్టు ఆదేశించింది. అలాగే ఎ6 నుండి ఎ23 వరకు వున్న నిందితులపై నేర నిరూపణ కాకపోవడంతో వారిని నిర్ధోషులుగా నిర్ధారించి వారిపై వున్న కేసులను కోర్టు కొట్టివేసింది. ఈ కేసులో నేర నిరూపణ అయిన ఐదు మంది నిందితులకు కోర్టు ఈ నెల 27వ తేదీన శిక్ష ఖరారు చేయనుంది. మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త కఠారి మోహన్ హత్య కేసులో ప్రధాన నిందితులుగా చంద్రశేఖర్ అలియాస్ చింటూ, వెంకటాచలపతి, జయప్రకాష్‌రెడ్డి, మంజునాథ్, వెంకటేష్‌లతో పాటు మరో 18 మంది వుండగా వీరిలో ఐదుగురిపై నేరం నిరూపణ అయ్యింది. 2015 నవంబర్ 17వ తేదీ ఉదయం 11.15 గంటలకు చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో వున్న అప్పటి మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త కఠారి మోహన్‌లపై చంద్రశేఖర్ అలియాస్ చింటూ, వెంకటాచలపతి, ములబాగల్ వెంకటేష్‌లతో పాటు 23 మంది రివాల్వర్‌లు, కత్తులు, మరణాయుధాలతో దాడి చేసి హత్య చేశారు. ఈ మేరకు చిత్తూరు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి 23 మంది నిందితులను గుర్తించి కోర్టులో 2016 ఫిబ్రవరి 18న చార్జ్‌షీటు దాఖలు చేశారు. ఈ కేసులో ఇప్పటికే ఎ22గా వున్న నిందితుడు విడుదలయ్యారు. అలాగే హత్యకు మరణాయుధాలు సరఫరా చేసిన వ్యక్తి ఎ 21 మృతి చెందాడు. అలాగే ఎ3, ఎ4లు ప్రస్తుతం జైలులో నిర్బంధంలో వుండగా, మిగిలిన వారు బెయిల్‌పై విడుదలై వెలుపల వున్నారు. ఈ కేసులో కోర్టు తుది తీర్పును శుక్రవారం వెలువరించడంతో ఎ1 నుండి ఎ5 వరకు వున్న నిందితులను సత్వరం రిమాండ్ కస్టడీలోకి తీసుకొని వారికి ఈ నెల 27వ తేదీ శిక్షను కోర్టు ఖరారు చేయనుంది.

# నిగ్గు తేలుద్దాం..సిద్ధమా జగన్?

>> కళాశాలల అభివృద్ధికి సంబంధించిన వాస్తవాలు తెలుస్తాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.

**సంక్షోభానికి మూలాలు** :రాష్ట్రంలో కొత్తగా 17ప్రభుత్వ వైద్య కళాశాలలను నిర్మిస్తామని ఆర్భాటంగా ప్రకటించిన జగన్‌రెడ్డి ఈ మేరకు తగు చర్యలు చేపట్టకపోవడం వల్లనే సంక్షోభం ఏర్పడిందన్నారు. 10కళాశాలలకు సంబంధించి ఈ సంక్షోభం మరీ తీవ్ర స్థాయిలోఉందని,దీనికి ప్రధాన కారకుడు మాజీ ముఖ్యమంత్రేనని సోదాహరంగా మంత్రి స్పష్టంచేశారు. ఈ కళాశాలల నిర్మాణం కోసం మొ త్తం రూ.8,480కోట్లు వెచ్చించాల్సి ఉండగా, ప్రకటన అనంతరం 4ఏళ్ళలో జగన్మోహనరెడ్డి కేవలం రూ.1,550.39కోట్లు మాత్రమే వ్యయం చేసి నందున సంక్షోభం నెలకొందని మంత్రి అన్నారు. పర్యావసానంగా 2023- 26మధ్యకాలంలో మొత్తం 2,550కొత్త ఎంబిబి ఎస్ ప్రవేశాలు కల్పిస్తాయని జగన్‌రెడ్డిఇచ్చిన హామీగాల్లో కలిసిపోయిందని,కేవలం 800ప్రవేశాలు మాత్రమే జరిగాయని మంత్రి వివరించారు.

# ప్రపంచంలో నం-1 కానున్న తెలుగుజాతి

## దుబాయ్‌లో డయాస్పోరా కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలో తెలుగు జాతి నెంబర్1 గా తయారవుతుందని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. తెలుగు జాతికి తిరుగే లేదన్నారు. ప్రపంచంలో ఎక్కడకు వెళ్లినా తెలుగు ప్రజలు ఉన్నతస్థాయిలో ఉండాలని ఆకాంక్షి ంచాను ఇప్పుడు అదే జరుగుతుండటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. 30యేళ్ల ముందు ఐటీని ప్రోత్సహించాను. తెలుగు వాళ్లు ఐటీ నిపుణులుగా ఇప్పుడు ప్రపంచం అంతా రాణిస్తున్నారు. సత్యనాదెళ్ల లాంటి తెలుగు వాళ్లు మైక్రోసాఫ్ట్ కంపెనీ సీఈఓగా ఉన్నారు. 2024 ఎన్నికల్లో కూటమి కోసం ప్రవాసాంధ్రులంతా తపించి గెలిపించారు. గల్ఫ్ దేశాల నుంచి మీరు తరలివచ్చి తెలుగు డయాస్పోరాకు హాజరు కావటం ఆనందాన్ని కలిగిస్తోంది. అబుదాబీ, దుబాయ్ ఆయిల్ ఎకానమీ నుంచి పర్యాటకం, నాలెడ్జి ఎకానమీ దిశగా నడుస్తున్నాయన్నారు. 1.50 లక్షల హోటల్ రూములతో ఆతిథ్య రంగానికి పెద్ద ఎత్తున ఆదాయాన్ని ఆర్జించి పెడుతోందన్నారు. గతంలో హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తీసుకువస్తే ఇప్పుడు ఏపీలోని విశాఖకు గూగుల్ తీసుకువస్తున్నామన్నారు. దేశంలో క్వాంటం వ్యాలీ ఉండే ఏకైక ప్రాంతం కూడా ఆంధ్రప్రదేశ్ మాత్రమే. ప్రతీ ఇంటికీ ఒక పారిశ్రామికవేత్తను తయారు చేసి లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. ఐటీ, కమ్యూనికేషన్ల రంగంలో విప్లవాత్మక మార్పులను అందిపుచ్చుకుంటున్నామన్నారు. సాంకేతికత ద్వారా పాలన అందించేలా వాట్సప్ ద్వారా 730కి పైగా పౌర సేవలు అందిస్తున్నా మన్నారు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పెట్టుబడులు ఆకర్షిస్తు న్నామని, 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ విశాఖలో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందన్నారు. తెలుగు డయాస్పోరా కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. భారీ సంఖ్యలో హాజరైన ప్రవాసాంధ్రులు,



దుబాయ్‌లో తెలుగు ప్రజలతో డయాస్పోరా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు

తెలుగు ప్రజలు యుఏఈ సహా కువైట్, ఒమన్, బహ్రెయిన్, ఖతార్ దేశాల నుంచి పెద్ద ఎత్తున తెలుగు ప్రజలు హాజరయ్యారు. తెలుగు డయాస్పోరా కార్యక్రమానికి హాజరైన మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్ధన్ రెడ్డి, ఏపీ ఎన్నార్టీ చైర్మన్ వేమూరి రవి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు జ్యోతి ప్రజ్వలన చేసారు.

**అంతర్జాతీయ స్థాయిలో భాగస్వామ్య సదస్సు:** విశాఖలో జరిగే సీఐఐ సదస్సుకు హాజరయ్యే వారికి హోంస్టేలో వసతి కల్పించే అంశాన్ని పరిశీలించాలని పేర్కొన్నారు. దేశ విదేశీ కంపెనీల ప్రతినిధులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన సీఎంలు, మంత్రులను, నిపుణులను కూడా ఈ సదస్సుకు ఆహ్వానించాలని చంద్రబాబు ఆదేశించారు.

# 13 నెలల శ్రమ

>> బడుల గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను ఎందుకు పరిగణించాలో మూడు ప్రధాన కారణాలు చెబుతాను. ఏపీలో అనుభవం కలిగిన దార్శనిక నాయకత్వం ఉంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నారు. పెద్ద ప్రాజెక్టులను రాష్ట్రానికి ఎలా తీసుకురావాలో ఆయనకు బాగా తెలుసునన్నారు.దీంతో పాటు కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా ఉంది. దీనివల్ల దేశంతో పాటు ఏపీలో కూడా సాఫీగా పెట్టు బడులు పెట్టేందుకు మీకు సహకారం లభిస్తుంది. ఏపీలో 50శాతం మంది ఎమ్మెల్యేలు కొత్తగా ఎన్నికయ్యారు. 25 మంది మంత్రుల్లో 17 మంది కొత్తవారు ఉన్నారు. రాష్ట్రాన్ని అగ్రపథాన నిలిపేందుకు మేమంతా కసితో పనిచేస్తున్నాం. మీరు ఒకసారి మాతో చేతులు కలిపిన తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు.. మన ప్రాజెక్ట్. మొదటగా మేం ఒక వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేస్తాం.ఆయా ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారులు, నాయకు లతో నిరంతరం ప్రాజెక్ట్ పురోగతిపై రోజువారీ పద్ధతిలో చర్చిస్తాం. ప్రాజెక్ట్ ఏ దశలో ఉందో, ఏం చేయాలో తెలు సుకుంటాం. ఉదా హరణకు ఆతిథ్య సేవల రంగంలో ఈ రోజు ఉదయం ఓ కంపెనీకి భూమి కేటాయింపు ప్రస్తుత పరిస్థితి, ఫైల్ ఎక్కడ ఉందో, క్లియరెన్స్ ఎప్పుడు వస్తుందో అన్న వివ రాలు పంపించాం. ఇచ్చిన హామీని అమలు చేయడం మాకు చాలాముఖ్యం. మీ ప్రాజెక్ట్ ను నిరంతరం ఫాలో అప్ చేస్తాం. మీరు నిర్దేశించిన సమయం కంటే వేగంగా పూర్తిచేయడమే మా లక్ష్యం. ఏపీకి గూగుల్ డేటా హబ్ గురించి అందరూ వినే ఉంటారు. దాని వెనుక 13 నెలల నిరంతర శ్రమ దాగి ఉంది. ఆ సంస్థ నాయకత్వం మొదట వచ్చినప్పుడు నేనుస్వయంగా వాళ్లను తీసుకెళ్లి ప్రాజెక్ట్ వచ్చే స్థలాన్ని చూపిం చాను. తర్వాత నేను వారి కార్పోరేట్ కార్యాలయానికి వెళ్లి ఎం దుకు ఏపీని ఎంచుకోవాలనే అంశంపై వారిని ఒప్పించాను. తర్వా త గూగుల్ నాయకత్వం వచ్చి ముఖ్యమంత్రి ఏపీలో కలిశారు. కేంద్ర ప్రభుత్వ విధానాల్లో కొన్ని మార్పులు చేయాలని వారు కోరారు. ప్రధానమంత్రి మోదీ. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్, కేంద్ర ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మాట్లాడి అవసరమైన విధానపరమైన సవరణలు చేశాం.దీంతో గూగుల్ ప్రాజెక్ట్ మాత్రమే కాదు.. భారతదేశం గ్లోబల్ డేటా సెంటర్ హబ్‌గా ఎదిగేందుకు మార్గం సుగమమైంది.ఆ ప్రాజెక్ట్ ను మేం 13 నెలల్లోనే పూర్తిచే శాం. మేం చెప్పిన సమయం కంటే ఒక నెల మాత్రమే ఆలస్య మైంది. నెల ఆలస్యంపై ఇప్పటికీ మేం బాధపడుతుంటాం. ఆదిత్య మిట్టల్, నాకు మధ్య ఒక్క జూమ్ కాల్ ద్వారా దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఆర్సెలర్ మిట్టల్ ఏపీకి వచ్చింది. ఇందుకు కావాల్సిన అనుమతులపై ప్రధాని మోడీతో చర్చించి మార్గం సుగమం చేశాం. నవంబర్‌లో ఈ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేయనున్నాం. గత 16 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టబడులు వచ్చాయి. ఇది కేవలం ఆరంభం మాత్రమే. ఇంకా ఎంతో సాధించాల్సి ఉంది.

**ఏపీని2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దుతాం:** దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏపీ రెండో స్థానంలో ఉంది.ఈ పెట్టుబడుల ద్వారా త్వరలోనే నెం.1 అవుతాం. మేం కేవలం ఎంవోయూల కుదుర్చుకోవడమే కాకుండా ప్రాజెక్టుల గ్రౌండింగ్ కోసం కృషిచేస్తున్నాం.ఎపిని 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ దిశగా తీసుకెళ్తాం,

విశాఖలో నవంబర్ 14,15 తేదీల్లో పార్ట్ నర్ షిప్ సమ్మిట్ జరగబోతోంది. ఇదో అద్భుతమైన నగరం. పార్ట్ నర్ షిప్ సమ్మిట్‌క్ హాజరై పెట్టుబడులకు గల అవకాశాలను పరిశీలిం చాలి. బెంగళూరు,గోవా నగరాల కలయిక విశాఖపట్నం. దేశంలోనే 9వ అతిపెద్ద ఆర్థిక నగరంగా విశాఖ ఉంది.

ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్(తి।తీది) నేష నల్ ఛైర్ దీపక్ రాజ్ గుప్తా, కాన్సుల్ జనరల్ ఆఫ్ ఇండియా(మెల్ బోర్న్) డాక్టర్ సుశీల్ కుమార్, సీఐఐ(కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) డైరెక్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

25-10-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
చవితి రా.3.48
అనూరాధ ఉ.7.51
వర్జ్యం : మ.2.08-3.55
దు.ఉ.6.03-7.38
శుభసమయం: ఉ.8.15-8.50, సా.7.00-8.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వారఫలం

**మేషం :** బ్యాంకు లావాదేవీలలోని లోపములను పరిశీలించుకొని లాభపడుతారు.

**వృషభం :** పంతాలు, వివాదాలు అధికమవుతాయి. ఓర్పు కలిగి ఉండటం చెప్పదగినది.

**మిథునం:** జీవిత భాగస్వామి సహాయసహకారాలు అందుకుంటారు.

**కర్కాటకం :** ఉన్నతాధికారులతో మాట్లాడునప్పుడు సంయమనం పాటించడం వలన లాభపడతారు.

**సింహం:** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య :** స్థిరాస్థి వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. వాహన సౌఖ్యం.

**తుల :** మిత్రుల నుండి సహాయ సహకారాలు పొందుతారు. వస్తులాభం.

**వృశ్చికం:** రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారికి విదేశీ పర్యటనలు.

**ధనుస్సు:** అనుకోకుండా కొన్ని అవకాశాలు లభిస్తాయి. సోదరుల కలయిక.

**మకరం:** పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు పెంచుకుంటారు.

**కుంభం:** చాకచక్యంగా వ్యవహరించి పనులు చక్కబెట్టుకుంటారు.

**మీనం :** ఎదుటి వారికి సైతం మీ సహాయసహకారాలు అందిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# స్వర్ణముఖిలోకి ఈతకెళ్లిన ఏడుగురు యువకులు

## ఒకరు మృతి, ముగ్గురు గల్లంతు

**తిరుపతిరూరల్, అక్టోబరు 24 ప్రభాతవార్త:** తిరుపతిరూరల్ మండలం వేదాంతపురం గ్రామ పంచాయతీలో విషాదం చోటు చేసుకుంది. వేదాంతపురం అగ్రహారానికి చెందిన ఏడుగురు బాలురు స్వర్ణముఖిలో సరదాగా ఈత కొట్టడానికి వెళ్లి ప్రమాదానికి గురైయ్యారు. స్వర్ణముఖినదిలో ఇసుక దిబ్బలపై ఆడుకుంటూ నీటిలో దిగిన యువకుల్లో నలుగురు వరద ప్రవాహానికి గల్లంతు అయ్యారు. చుట్టుపక్కల ఉన్న స్థానికులు గమనించి ముగ్గురు యువకులు విష్ణు, మణిరత్నం, కృష్ణలను రక్షించారు. మిగతా నలుగురు ఆచూకి తెలియలేదు. పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, స్థానికులు గాలింపు చర్యలు చేపట్టగా బాలు (16) అనే యువకుడి మృతదేహం లభ్యం కాగా సిపిఆర్ చేసిన ఫలితం లేకపోయింది. మిగత ముగ్గురు ప్రకాశ్ (17), చిన్న (15), తేజు (19) యువకుల ఆచూకి తెలియరాదు. ఈ ముగ్గురు కోసం పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, ఫైర్ సిబ్బంది గాలింపు చర్యలు చేపడుతున్నారు. ఈ ఘటనతో వేదాంతపురంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతిచెందిన యువకుని తల్లిదండ్రులు, ఆచూకి తెలియని యువకుల తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు.

వార్త

కొద్దిపాటి నిర్లక్ష్యం కూడా
ఒక్కోసారి పెద్ద పెద్ద సమస్యలను సృష్టిస్తుంది.
-ఫ్రాంక్లిన్

# రహదారిలో మరణ మృదంగం!

కర్నూలు శివార్లలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో 20 మంది ప్రాణాలు గాల్లో కలిసిపోయాన్న వార్తవింటేనే హృదయ విదారకమవుతుంది. జాతీయ రహదార్లలో అతివేగం ప్రమాదకరమన్న సంకేతాలు, హెచ్చరికలలో ఎన్ని బోర్డులు పెట్టినా వేగ నియంత్రణలో అటు డ్రైవర్లు కాని, వారిని అదుపు చేయడంలో ఆర్టీఏ అధికారులు కానీ ప్రత్యేక శ్రద్ధ పెట్టకపోవడంతో అన్యాయంగా ప్రాణాలు పోతున్నాయి. గమ్యానికి సజావుగా చేరుతామన్న నమ్మకంతోగురువారం రాత్రి హైదరాబాద్ నుంచి బెంగళూరుకు ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సెక్కిన 41 మంది ప్రయాణికుల్లో 19 మంది ఈ ప్రమాదంలో బుగ్గిపాలయ్యారు.వారు నిద్రిస్తున్నస్లీపర్ లోనే మాడి మసయిపోయారు. బతికి బయటపడిన వారిలో 21 మంది ప్రయాణికులు ఈ అతివేగాన్ని గమనించి బస్సులో ఆందోళన చెందినవారే. కీడు శంకించిన వారే. ముందు నుంచి బయటపడాలనుకున్న ప్రయాణికుల దురదృష్టమేమిటో కానీ హైడ్రాలిక్ డోర్‌ఓపెన్ కాలేదు. వెనకనున్న అద్దాలు బద్దలు కొట్టి బయటకు వచ్చిన వారే సజీవులైనారు. మిగతా వారంతా విగత జీవులే. కనీసం వారి మృతదేహాలు గుర్తుపట్టేందుకు కూడాలేదు. వారి బంధువులతో పోల్చుకునే డిఎన్ఎ పరీక్షలు జరిగితే తప్ప ఎవరి వారెవరెవరో తెలుసుకోవడం కష్టం. సాధారణంగా రాత్రి ప్రయాణాలంటేనే భయంకర అనుభవాలు చూడాల్సి వస్తుంది. ప్రయాణంలో నిద్ర సమయం కలిసి వస్తుందనే ఆలోచనలతో టిక్కెట్ ధర ఎక్కువయినా రాత్రిపూట ప్రయాణమైనా చేయడానికిష్టపడ్తారు. కర్నూలు నుంచి డోన్‌కు వెళ్లేదారిలో కర్నూలు శివారు ఉల్లింద కొండ సమీపంలో చిన్నటేకూరు గ్రామంవద్ద తెల్లవారు జామున 3.30కి ఒక ప్రయివేటు ట్రావెల్‌బస్సు బైకును ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఢీకొట్టగానే బైకును 300 మీటర్ల దూరం ఈ బస్సు ఈడ్చుకెళ్లడంతో ద్విచక్ర వాహనం పెట్రోలు బంక్‌లో మంటలు చుట్టుముట్టాయి. ఈ ప్రమాదం జరిగినప్పుడు డ్రైవరు బస్సునుంచి దూకి పరారైపోయాడే తప్ప ప్రయాణికుల క్షేమం గురించి ఆలోచించినట్లు లేదు. ప్రత్యక్ష సాక్షులు చెప్పే కథనాలను బట్టి సహాయ డ్రైవరు బస్సు ఎమర్జెన్సీ డోర్ తెరవాలని చూసినా తలుపులు తెరుచుకోలేదు. బస్సులోకి పొగచూరి స్లీపర్‌లో పడుకున్న వారికి తప్పించుకునే అవకాశమే లేకపోయింది. కింది సీట్లలో ఉన్న 21 మంది మాత్రమే బస్సు అద్దాలు బద్దలు కొట్టుకుని ప్రాణాలతో బయట పడ్డారు. ప్రమాదాలు జరిగినప్పుడల్లా అటు అధికారులు కానీ బస్సు తాలూకు డ్రైవర్లు కానీ అసలు సమాచారాన్ని మించి ఏవేవో కథలు వినిపిస్తూనే ఉంటారు. కానీ ప్రయాణికుల్ని రక్షించే బాధ్యతను ఏ మేరకు చేపట్టారో చెప్పరు. చెప్పలేరు. ఈ ప్రమాదం విషయంలో ఉభయ తెలుగు రాష్ట్రాల అధికారులు, మంత్రులు చెప్తున్న సమాచారానికి పొంతనలేదు. అతివేగాన్ని గమనించి ఆందోళనతో ఆక్రందించిన వారు తెగించి బయటపడ్డారు. నిజానికి బస్సు ఇన్సూరెన్స్ రోడ్‌టాక్స్, బేస్ రిజిస్ట్రేషన్ వంటి అంశాలపై నిర్దిష్టంగా చెప్పగలిగినవారు లేరు. ప్రమాదం జరుగుతుందని ఊహించకపోయినా, ఒకవేళ ప్రమాదం జరిగితే ప్రయాణికులకు అందివ్వాల్సిన పరిహారానికి అర్హత లెక్కకట్టేందుకైనా బీమా సౌకర్యం ఉండాల్సిందే. వాహనానికి ఫిట్‌నెస్ ఎంత అవసరమో, ఇన్సూరెన్స్ తాజాగా ఉందోలేదో తనిఖీ చేయాల్సిన బాధ్యత రవాణా శాఖ అధికారులదే. ఈ బస్సుకు సంబంధించిన వివరాల్లోకి వెళ్తే డయ్యూడామన్ రిజిస్ట్రేషన్ జరిగింది.ఈ మధ్య కాలంలో బస్సుకు ఎక్కడ కొన్నా ఎక్కువ సీట్లు బాడీ బిల్డింగ్ కోసం వేరేరాష్ట్రాలకు వెళ్తుంటారని, బస్సుమాత్రం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల మధ్య తిరుగుతుంటాయి. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు ఆర్టీఏ అధికారులు నానా హంగామాచేస్తుంటారు. కానీ విధి నిర్వహణలో బాధ్యతారాహిత్యం వహించిన అధికారులెవరో తేల్చివారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు ఏ ప్రభుత్వం వద్ద నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలన్న చట్టపరమైన ఆదేశాలు ఏవీ అమల్లో ఉండవు. బస్సు మంటల్లో కాలిపోకముందే అదృష్టవశాత్తు వెనుక డోర్ బద్దలు కొట్టి కొందరు తమను రక్షించారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ముందుగానే డ్రైవరు హెచ్చరికగా ముందు తలుపు తీసివుంటే మరికొందరు బతికి ఉండేవారన్న అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారు. గాఢనిద్రలో ఉన్నవారు ఎవరూ బతికి బయటపడలేదు. లోపల చిక్కుకున్న వారి ఆర్తనాదాలు విని బయటవారే వారిని రక్షించేందుకు పూనుకున్నారు.వారు అభినందనీయులు. బైకిస్టు శివశంకర్ మృతి చెందినవారిలో ఉన్నారు. ఫోరెన్సిక్ బృందం ఆధ్వర్యంలో మృతదేహాలు ఉన్న చోటనే పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు. ఇలాంటి అనుభవం తలచుకుంటేనే మనసు కలిచివేస్తుంది. ప్రయివేట్ ట్రావెల్ బస్సులు నడిపే తీరులోనే ఎన్నో లోపాలున్నట్లు గతంలో నుంచే ఆరోపణలున్నాయి. అధికారులు తరచు తనిఖీలు చేస్తుంటే ఇలాంటి ప్రమాదాలు నివారించవచ్చు. అలాకాకుండా నిర్ణీత సమయంలో ఆర్టీఏ అధికారులు తనిఖీలు చేపట్టడం, బస్సుల ఇన్సూరెన్స్ తాజాగా అమలులో ఉండే విధంగా యాజమాన్యాన్ని హెచ్చరించే విధి నిర్వహణచేసే విధంగా అధికారులను ఆదేశించాలి. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు విషయమైడ్రైవర్లకు అవగాహన కల్పించే బాధ్యత ప్రభుత్వమే తీసుకోవడం వలన ప్రమాదాల్లో ప్రాణనష్టాన్ని నివారించేందుకు అవకాశం ఉంటుంది. అప్పుడే డ్రైవర్ల నిర్లక్ష్యం వలన ప్రమాదాలు పునరావృతం అవకుండా చూడొచ్చు.

> సమర్థులైన వారే ఎప్పుడూ నాయకత్వం వహిస్తారు. అందరికీ మార్గదర్శకులవుతారు. తక్కినవారు వారిని అనుసరిస్తూ ఉంటారు.
>
> సర్వేపల్లి రాధాకృష్ణన్



> ఒక గొప్ప జాతిగా మారాలనుకున్న దేశ ప్రజలకు సామూహిక క్రమశిక్షణ అన్నది అత్యావశ్యకమైన నిబంధన.
>
> మహాత్మా గాంధీ



# మాటల్లో ఆగ్రహం, చేతల్లో అనుగ్రహం!

***తెలుగు రాష్ట్రాల్లో కూడా ఎంతో మంది ఉన్నతాధికారులపై వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు చేసి చర్యలకు సిద్ధమైనా ప్రభుత్వం నుంచి అనుమతి లభించక ఆగిపోయిన సంఘటనలు కోకొల్లలు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విజిలెన్స్ కమిషనర్ రామచంద్రసమాల్ బయటపెట్టిన విషయాలు అందుకు అద్దం పట్టాయి. అప్పుడే కాదు నేటికీ కూడా కొందరు సీనియర్ రాజకీయ నాయకులు ఈ అవినీతిలో మునిగి తేలుతున్నారు. కాంట్రాక్టుల కోసం ఏకంగా మంత్రులే బహిరంగంగా పోటీపడుతూ విమర్శనాస్త్రాలు కురిపించుకుంటుంటే ఏమనుకోవాలి? ఎవరికి చెప్పుకోవాలి? ముఖ్యంగా నిజాయితీ, సమర్థవంతంగా పనిచేసే అధికారులను ఎంపిక చేసి అక్కడ నియమించడంలో విఫలమవుతున్నారనే విమర్శలను కొట్టివేయలేం. ఒకవేళ అధికారులు ఎవరైనా చర్యలకు నడుం కట్టినా పగ్గాలు బిగపట్టిన పాలకుల చర్యలే అడ్డుకొంటున్నాయనే విమర్శలను కాదనలేం.***

దామెర్ల సాయిబాబ

'పరంబు పంజైనా బసులకాపరి తప్పు, ప్రజలు దుర్జనులైనా ప్రభువుని తప్పు, భార్య గయ్యాలి అయి నా ప్రాణనాథుని తప్పు, తనయుండు దుష్టుడైనా తండ్రితప్పు, కూతురు చెడిన మాత తప్పు,సైన్యంబు చెదరినా సైన్యనాధుని తప్పు... అంటూ ఎవరు తప్పుచేస్తే ఎవరు బాధ్యులో ఏనాడో ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి శతకంలో శేషప్ప కవి చెప్పారు. దేశంలో అవినీతి,అక్రమాలు, ఆశ్రితపక్షపాతాలు పెరిగిపోతున్నాయని అందరూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవస్థ ఇలా దిగజారిపోవడానికి ఎవరు బాధ్యులో తెలియనివారు లేరు. ఈ పార్టీ,ఆపార్టీ అనికాదు. తర తమ బేధాలు లేకుండా ఎవరు అధికారంలో ఉన్నా 'తిలాపాపం తలా పిడికెడు' అన్నట్లు మానవతా విలువలను మంట కలుపుతున్నారు.తెలుగు రాష్ట్రాలతోసహా దేశంలో అవినీతి అంతకంతకు పెరిగిపోతున్నది. పాలకులు అభివృద్ధి పేరుతోఎన్ని లక్షల కోట్లు అప్పులు తెస్తు న్నారో అదే స్థాయిలో అవినీతి కూడా విజృంభిస్తున్నది. ప్రపంచ బ్యాంకు, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు ఒక్కటేమిటి ఎక్కడ అప్పు దొరుకుతుందో శోధించి అక్కడికి వెళ్లి రకరకాల విన్యాసాలుచేసి ఒప్పించి, మెప్పించి అప్పులు తెచ్చుకుంటున్నారు. అప్పులు తేవడమే గొప్పగా చెప్పుకునే పరిస్థితులు దాపురించాయి. ఇప్పటికిప్పుడు ఈ సంప్రదా యం ఆరంభం కాకపోయినా గత రెండు,మూడు దశాబ్దాల నుంచి కొనసాగుతున్నా రానురాను పెరిగిపోతున్నది. మరొకపక్క అప్పులతోపాటు పన్నుల రూపంలో ఆదాయాన్ని పెం చుకుంటున్నారు. ఇంకొక పక్క దిగజారిపోతున్న మానవతా విలువలపట్ల నిజాయితీ అధికారుల ఆవేదన మౌనరోదనగా మిగిలిపోతున్నది. అంతో, ఇంతో నిజాయితీతో జీవనం సాగిస్తున్న అధికారులను అసమర్థులుగా పరిగణించే దురదృష్ట పరిస్థితులుదాపురించాయి. ఎలుకలను చూసి పిల్లి తప్పు కున్నట్లుగా అవినీతిపరుల ముందు నీతివంతులు తలవంచు కునే నికృష్టపు రోజులు వచ్చాయి. రాష్ట్రాల పరిధిలో ఎసిబి కానీ కేంద్రస్థాయి సిబిఐ కానీ రాజకీయ ఒత్తిడిల నుంచి బయటపడలేకపోతున్నాయి. రాజకీయ అవినీతి శృతి మించి పోతున్నది. అధికారుల్లో ఉన్న అవినీతి ఒక ఎత్తైతే, కీలక పదవులు నిర్వహిస్తున్న కొందరు పెద్దలు, ప్రజాసేవ ముసుగులో చెలామణి అవుతున్న మరికొందరు రాజకీయ నాయకులు దళారుల వల్లనే పరిస్థితి అదుపు తప్పిపోతున్నదేమో ననిపిస్తున్నది. వారి రాజకీయ అధికారం ధాటికి నిజాయితీ, సమర్థులైన అధికారులు సైతం నిస్సహాయంగా ఉండిపోతున్నారు. అవినీతి మూలంగా స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి ఇప్పటివరకు ఎన్ని లక్షలకోట్లు భారత్ కోల్పోయిందో అంచనాలకే అందదు. అవినీతిని అంతం చేయాల్సిన కీలక పదవుల్లో ఉన్న కొందరు రాజకీయ నాయకులే చట్టానికి చుట్టాలై చక్రం తిప్పుతున్న సంఘటనలు గతంలో ఎన్నో బయటపడ్డాయి. పశ్చిమబెంగాల్ మాజీ మంత్రిఒకరు ఉపాధ్యాయ నియామకాల కుంభకోణంలో కోట్లాది రూపాయలు దిగమింగి తన ఆత్మమిత్రురాలు ఇంట్లో గుట్టుచప్పుడు కాకుండా దాచిపెట్టిన వైనాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రట్టు చేసింది.ఆ మధ్య కర్ణాటకలో బాధ్యత కలిగిన మంత్రే తనచావుకు కారణమని ఒక యువ గుత్తేదారు ఆత్మహత్య చేసుకున్నారు. దాంతో తప్పనిపరిస్థితుల్లో ఆ మంత్రి రాజీనామా చేయాల్సివచ్చింది. సబ్బుల తయారీకి అవసరమైన ముడిసరుకుల టెండర్ ఆమోదముద్ర పొందడానికి లంచం ముట్టచెప్పాల్సిందేనని గుత్తేదారుకు ఆ ప్రాంత శాసనసభ్యు డు తన కుమారుడికి అప్పగించడంతో ఏకంగా నలభై లక్షలరూపాయలు తీసుకుంటూ లోకాయుక్త పోలీసుల ఉచ్చులో చిక్కుకున్నాడు. ఇక

**ఒక్క మాట**

సాక్షాత్తు హైకోర్టు న్యాయమూర్తి ఇంట్లో జరిగిన అగ్నిప్రమాదంలో లక్షలాది రూపాయలు నోట్లకట్టలు బయటపడ్డాయి. రాజ్యాంగంకల్పించిన రక్షణవల్ల ఆయనపై కనీసం ఎఫ్‌ఐఆర్ కూడా వెంటనే చేయలేని నిస్సహాయ పరిస్థితి. దీంతో ఆ డబ్బు ఎక్కడినుంచి వచ్చింది?ఎవరు ఎందుకోసం ఇచ్చారు? తదితర ప్రశ్నలకు జవాబు దొరకదు.మొన్న ఒడిశాలో ఒక సబ్ కలెక్టర్‌గా పనిచేస్తున్న ఒక ఐఎఎస్ అధికారి పది లక్షల లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. ఆయన ఇంటో సోదా చేసి నలభైలక్షలకుపైగా నగదును అధికారులు కనుగొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఎంతో మంది ఉన్నతాధికారులపై వచ్చిన ఆరోపణలపై దర్యాప్తుచేసి చర్యలకు సిద్ధమైనా ప్రభుత్వం నుంచి అనుమతి లభించక ఆగిపోయిన సంఘటనలు కోకొల్లలు.గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విజిలెన్స్ కమిషనర్ రామచంద్రసమాల్ బయట పెట్టిన విషయాలు అందుకు అద్దంపట్టాయి.అప్పుడేకాదు నేటికీ కూడా కొందరు సీనియర్ రాజకీయ నాయకులు ఈ అవినీతిలో మునిగి తేలుతున్నారు. కాంట్రాక్టుల కోసం ఏకంగా మంత్రులే బహిరంగంగా పోటీపడుతూ విమర్శనాస్త్రాలు కురిపించుకుంటుంటే ఏమనుకోవాలి? ఎవరికి చెప్పుకోవాలి? ముఖ్యంగా నిజాయితీ, సమర్థవంతంగా పనిచేసే అధికారులను ఎంపిక చేసి అక్కడ నియమించడంలో విఫలమవుతున్నారనే విమర్శలను కొట్టివేయలేం. ఒకవేళ అధికా రులు ఎవరైనా చర్యలకు నడుం కట్టినా పగ్గాలు బిగపట్టిన పాలకుల చర్యలే అడ్డుకొంటున్నాయనే విమర్శలను కాదనలేం.ఏళ్లతరబడి కష్టపడి అక్రమార్జనను వెలికితీసి కేసులుపెట్టిన తర్వాత కూడా మూడోకంటికి తెలియకుండా కేవలం రాజకీయఒత్తిడిల మేరకు ఉపసంహరించిన సందర్భాలు గతంలో ఎన్నో ఉన్నాయి.ఫలితంగా అవినీతి అదుపు లేకుండాపోతున్నది. అవినీతి రకరకాలుగా ఉంటుంది. అందులో ఒకరకం మనిషికి కనపడదు. ఇచ్చిపుచ్చుకునే చేతులు రెండూ అదృశ్యంగానేఉంటాయి.మూడో నేత్రానికి దృశ్యగోచరమయ్యే అవకాశం ఉండదు. సమయం, సందర్భాన్ని బట్టివదంతులు, ఆరోపణలు,నిజానిజాలు, వ్యక్తిగత గుణగణాలు, గత,ప్రస్తుత పరిస్థితులను బట్టివనరులు, తాహతులు అంచనా వేసుకొని ఎవరికివారే ఊహాజనితమైన నిర్ణయానికి రావాల్సిందే తప్ప ప్రత్యక్ష సాక్షులతో రుజువు చేయడం అసాధ్యం.ఇది పైస్థాయిలో అయితే మరింతకష్టం. ముడుపులు ఇచ్చినవారు ఇచ్చినట్లు కానీ, తీసుకున్నవారు తీసుకున్నట్లు కానీ ఏపరిస్థితుల్లోనూ చెప్పరు.ఎవరైనా ఆరోపణలుచేసినా ఇద్దరుకలిసి ఖండించడమేకాదు తమ పరువుకు భంగం కలిగించారంటూ న్యాయస్థానం మెట్లెక్కడానికి కూడా వెనుకాడరు.ఇక ఎవరైనా ఫిర్యాదు చేస్తే ఆ సమాచారం మేరకు వలపన్ని పట్టుకున్న కేసుల్లో కూడా ఏళ్లతరబడి జాప్యం జరిగి కోర్టుల్లో వీగిపోతున్నాయి. ప్రజల అందరి ముందు వికృతరూపం ధరించి నాట్యం చేసేది మరోరకం అవినీతి. అది ప్రజలకే కాదు పాలకులకు కూడా స్పష్టంగా తెలుసు.ప్రభుత్వం అప్రతిష్టపాలయ్యేది కూడా ఇక్కడే.ఇప్పుడు తాజాగా తెలంగాణలో చెక్‌పోస్టులను రద్దుచేస్తూ నిర్ణయం తీసుకున్నారు. చెక్‌పోస్టుల్లో భారీఎత్తున అవినీతి జరుగుతున్నదని,ప్రైవేట్ దళారులను పెట్టుకొని వేలాది రూపాయలు వసూలు చేస్తున్న విషయం బహిరంగ రహస్యమే. నిన్న,మొన్న జరిగిన ఎసిబి దాడుల్లో ఇది బయట పడింది. ఇప్పుడే కాదు అంతకుముందు కూడా ఎన్నోసార్లు ఈ చెక్‌పోస్టులపై ఆకస్మిక తనిఖీలు చేసిలక్షలాది రూపాయలుపట్టుకున్న ఉదంతాలు ఎన్నోఉన్నాయి. ఇన్ని దశాబ్దాలుగాఅక్కడ జరుగుతున్న అవినీతి స్పష్టంగా తెలిసినా దాన్ని నిరోధించలేకపోయారు.ఇప్పుడు తాజాగా ఆ రవాణా చెక్ పోస్టులను ఏకంగా ఎత్తివేస్తూ ప్రభుత్వం ఆదేశాలుఇచ్చింది. వాస్తవంగా ఇతర రాష్ట్రాలనుంచి తెలంగాణలోకి వచ్చే వాహనాల నుంచి పన్నువసూలు తాత్కాలిక పర్మిట్లజారీ పేరుతోపాటు మోటారు వాహనాల చట్టం ఉల్లంఘలను అరికట్టేందుకు ఈ చెక్‌పోస్టులను ఏర్పాటుచేశారు. కానీ జిఎస్టీ అమలులోకి వచ్చిన తర్వాత చెక్‌పోస్టుల అవసరం లేదని కేంద్రం స్పష్టం చేసినా అనేక రాష్ట్రాలు చాలాకాలం క్రితమే వీటిని తొలగించినా తెలంగాణలో మాత్రం ఇవి మొన్నటి వరకు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ చెక్‌పోస్టుల తొలగింపుపై ఈ యేడాది జులై ఆఖరివారంలోనే మంత్రివర్గం కూడా నిర్ణయం తీసుకున్నది. అయినా అవి తొలగిపోలేదు. మోకాలొడ్డిందెవరు?ఈజాప్యానికి కారణాలు ఏమిటో పెద్దగా ఆలోచించాల్సిన పనిలేదు. అయితే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మొన్న ఈవిషయంలో ఆగ్రహం వ్యక్తంచేయడంతో హుటాహుటిన అమలుకు శ్రీకారం చుట్టారు. జిఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత చెక్‌పోస్టులు అవసరంలేదనే కారణం చూపిఎత్తివేసిన మాట నిజమే అయినా అక్కడ జరుగుతున్న అవినీతిని నియంత్రించలేకపోయారనేది వాస్తవం.అందరూ అవినీతికి పాల్పడుతున్నారని చెప్పడం లేదు.కానీ అధికశాతం ఆ బాటవైపే నడుస్తున్నారు.ఏదిఏమైనా అవినీతి శృతిమించిపోతున్నది.ఉన్నత స్థాయిలో ప్రధానంగా రాజకీయ అవినీతి అరికట్ట కుండా దేశం నుండి దాన్ని పారద్రోలడం అంత సులభం కాదు. ●

# మూడు పువ్వులు ఆరుకాయలుగా చీప్ లిక్కర్ వ్యాపారం

బుగ్గన మధుసూదనరెడ్డి

రాష్ట్ర వ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ వారు ఇబ్బడి ముబ్బడిగా చీప్ లిక్కర్ షాపుల ఏర్పాటుకు లాటరీ రూపేణ ఎన్నిక అయిన వారికి గ్రామ,గ్రామాన, ఆయా నగరాలలో అనుమతులు మంజూరు చేసిన విషయం మనందరికీ విదితమే. అయితే ఒకవైపు ఈ చీప్ లిక్కర్ షాపుల ద్వారా వాటి యజమానులకు లక్షల్లో ఆదాయం సమకురుతూ ఉంటే, మరోవైపు దీనికి బానిసలు అయిన నేటి యువత జీవితాలు మాత్రం అధోగతి, గుగ్గిపాలు అవుతున్నాయి అనే మాట సత్యదూరం కాదు. ఇక రోడ్డు మీద మనం ఏదేని పని మీద నడిచి వెళ్తుంటే ఏదైనా హీరో సినిమా రిలీజ్ అయితే ఏ విధంగా టికెట్ల కోసం క్యూలో నిలబడతారో ఆ విధంగా మందుబాబులు, మద్యం ప్రియులు చీప్ లిక్కర్ కోసం ప్రతిరోజు ఉదయం నుంచే షాపుల దగ్గర బారులు తీరి ఉండటాన్ని చూస్తే మన దేశం ఎటుపోతుందో,ఎలాంటి వినాశక పంథాలో పయనిస్తుందో ఒక్కసారి తలచుకుంటేనే ప్రతి మానవతావాది గుండె కూడా కాస్తంత బాధతో బరువెక్కిపోతుంది అనే మాట అక్షర సత్యం. ఎందుకంటే నేటి యువత ఈ చీప్ లిక్కర్‌కు ఎక్కువగా బానిసలై దాసోహమై అటు తమ ఆరోగ్యాన్ని గుల్ల చేసుకోవడంతో పాటు,ఇటు ఆర్థికంగా కూడా చితికిపోతుండటం ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి ఎంతైనా ఆందోళనకరమైన విషయం. అదే విధంగా 'మందు వేయరా చిందులు తొక్కరా' అన్న తరహాలో ముఖ్యంగా సామాన్య, దిగువ తరగతి ప్రజానీకం ఈ చీప్ లిక్కర్ మత్తుకు ఎక్కువగా బలిఅవుతూ తమ కుటుంబ సభ్యులను సైతం ఆర్థికంగా దివాలాఎత్తి రోడ్డునపడే పరిస్థితిని కల్పిస్తుండటం అత్యంత శోచనీయమైన,హేయమైన విషయం. ఇక మన రాష్ట్రప్రభుత్వం వారు తమ ప్రభుత్వాన్ని నడపడానికి ఈ చీప్ లిక్కర్ షాపుల ఏర్పాటుకు ఎడాపేడా గ్రీన్ సిగ్నల్ ఇస్తుండటంతో ఇక చీప్ లిక్కర్ రాష్ట్ర వ్యాప్తంగా కూడా ఎక్కడ చూసిన ఏరులై పారుతుండటం, అందుకు మద్యం ప్రియులు సైతం తమ వంతుగా సహకరిస్తుండటంతో ఇక రాష్ట్ర ప్రభుత్వం వారికి ఎదురులేకుండా పోయింది. తద్వారా వారి పరిస్థితి ఆడింది ఆట పాడిందిగా మారిపోయింది. ఇంకా చెప్పుకుంటూపోతే తెలిసో తెలియకో లేదా చెడు స్నేహల మూలనో నేటి యువత ఒక్కసారి ఈ చీప్ లిక్కర్‌కు పొరపాటున బానిసలు అయ్యారో ఇక వారి జీవితాలు కుక్కలు చింపిన విస్తరే. ఇక వీరి అగమ్యగోచర పరిస్థితి ఎలా ఉంటుంది అంటే చీప్ లిక్కర్‌కు బానిసలు అయిన పుణ్యమా అని వీరికి అటు బయటి సమాజంలోని ప్రజలతో, ఇటు తమ కుటుంబసభ్యులతో నిత్యం చివాట్లు, అవహేళనలు తప్పవు కాక తప్పవు.ఇక వీరిరువురి దృష్టిలో వీరు ముందుకు బానిసైన చవట దద్దమ్మలుగా మిగిలిపోవాల్సిందే.అంతేకాదు వీరు చీప్ లిక్కర్‌ను పీకలదాకా సేవించి ఇటు తమ ఇంటికుటుంబ సభ్యులతో వాగ్వివాదానికి దిగడం,అటు తమ ప్రాంతవాసులతో కూడా చీటికిమాటికీ అరుపులు,కేకలతో గోడవలకుదిగుతూ వారికి కంటిమీద కునుకు లేకుండా చేయడం ఈ మందు బాబులకు నిత్యకృత్యమైన వ్యవహారంగా జరుగుతూ ఉంటుంది.ఏదిఏమైనా ఈ చీప్ లిక్కర్‌వ్యసనం మూలాన ఇటు మందు బాబులు చాలాతీవ్ర స్థాయిలో ఆర్థికంగా నష్టపోవడం,అటు ఈ సమాజంలోతమ కుటుంబ సభ్యుల పరువు ప్రతిష్టలను బజారుకు ఈడ్చడం, ఒక సహజ ప్రక్రియ. నేటి యువత తల్లిదండ్రులు ఎల్లవేళలా నిత్యం అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఎలాంటి పరిస్థితుల్లో ఈ చీప్ లిక్కర్ వ్యసనానికి బానిసలు కాకుండా చూడాల్సిన బాధ్యత వారి భుజస్కందాలపై ఉంది. ●

# రోడ్డు భద్రత దేశ అభివృద్ధికి పెను సవాలు

డి జె మోహన రావు

ఒక దేశ సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక అభివృద్ధిలో రవాణా వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది. సువిశాలమైన మనదేశంలో రవాణా జాతీయ, రాష్ట్ర, గ్రామీణ రహదారుల గుండా జరుగుతుంది. మన దేశంలో అన్ని రహదారులు కలిపి సుమారు 63.31 లక్షల కిలోమీటర్ల పొడవుతో ఉన్నాయి. ఇది ప్రపంచంలోనే రెండవ అతి పెద్ద రోడ్డు వ్యవస్థగా గుర్తింపు పొందింది. మొత్తం సరుకు రవాణాలో 71శాతం, ప్రయాణీకుల రవాణాలో 85శాతం రోడ్డుమార్గం ద్వారానే జరుగుతున్నాయి. జాతీయ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదిక ప్రకారం,2023సంవత్సరంలో దేశంలో4,64,029 రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయి. 2022లో జరిగిన 4,61,312 ప్రమాదాలతో పోలిస్తే ఈ సంఖ్య పెరిగింది. ఈ ప్రమాదాలలో 1,73,826 మంది ప్రాణాలు కోల్పోగా, 4,47,969 మంది గాయాల పాలయ్యారు. మరణాల సంఖ్య కూడా 2022 (1,71,100) తో పోలిస్తే 1.6 శాతం పెరిగింది. రోడ్డు ప్రమాదాల్లో అత్యధిక మరణాలు జాతీయ రహదారుల్లో 34.6 శాతం(60,127) నమోదయ్యాయి. ఆ తర్వాత రాష్ట్రరహదారుల్లో 23.4 శాతం(40,611 మరణాలు) సంభవించాయి.ఎక్స్‌ప్రెస్‌వేలపై మొత్తం 3,630 రోడ్డు ప్రమాదాలు నమోదవ్వగా 2,762 మంది గాయపడ్డారు. 2,372 మంది మరణించారు. మొత్తం రోడ్డు ప్రమాద మరణాలలో ద్విచక్ర వాహనాల వల్ల అత్యధికంగా 79,533 (45.8 శాతం )మరణాలు సంభవించాయి. ఆ తర్వాత పాదచారుల మరణాలు 27,586 (15.9శాతం), ఇతర వాహనాల వలన 24,776 (14.3శాతం) మరణాలు నమోదయ్యాయి. అత్యధిక ప్రమాదాలు సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9గంటల మధ్య నమోదవుతున్నాయి. ఇది మొత్తం ప్రమాదాలలో 20.7శాతంగా ఉంది.2023లో జాతీయ రహదారులపై జరిగిన రోడ్డు ప్రమాదాల్లో అత్యధిక మరణాలు ఉత్తరప్రదేశ్‌లో 11.7 శాతం(7,041),ఆ తర్వాత తమిళనాడులో 10.4 శాతం(6,258), మహారాష్ట్రలో 8.5 శాతం (5,104),కర్ణాటకలో 7శాతం (4,230),మధ్యప్రదేశ్‌లో 7 శాతం (4,184 మరణాలు) నమోదయ్యాయి. సాధారణంగా, రోడ్డు ప్రమాదాల వల్ల మరణించే వారి కంటే గాయపడే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. కానీ అండమాన్ నికోబార్ దీవులు, జార్ఖండ్, పంజాబ్, బీహార్, ఉత్తరప్రదేశ్‌లలో మాత్రం గాయపడిన వారి కంటే రోడ్డు ప్రమాదాలవల్లే ఎక్కువ మరణాలు సంభవిస్తాయి.దేశంలో వాహనాల సంఖ్య పెరిగిపోతుండటంతో ప్రమాదాలు, మరణాలు పెరుగుతున్నాయి. ప్రమాదాలకు కారణాలలో అతి వేగం మొదటిది. ఇది మొత్తం రోడ్డు ప్రమాద మరణాలలో 58.6 శాతం(1,01,841) ప్రాణాలను బలిగొంది. ప్రమా



దకరమైన లేదా అజాగ్రత్తతో కూడిన డ్రైవింగ్ లేదా ఓవర్‌టేకింగ్ కారణంగా 23.6 శాతం(41,035) మరణాలు సంభవించాయి. ఇవి కాకుండా, మద్యం లేదా మాదకద్రవ్యాలు సేవించి వాహనం నడపడం, రాంగ్‌రూట్ డ్రైవింగ్, మొబైల్ ఫోన్ వాడకం, సిగ్నల్ జంపింగ్ వంటివి కూడా ప్రాణాంతక కారణాలుగా ఉన్నాయి. మరోవైపు, వ్యక్తిగత నిర్లక్ష్యం వల్ల సంభవించే ప్రమాదాలకు ప్రధాన కారణాలలో హెల్మెట్ ధరించకపోవడం, సీటు బెల్టు పెట్టుకోక పోవడం, మైనర్లు డ్రైవింగ్ చేయడం వంటివి ఉన్నాయి. మౌలిక సదుపాయాల లోపాలు కూడా ప్రమాదాలకు ప్రధాన కారణాలు. నాణ్యత లేని రహదారి నిర్మాణం లేదా గుంతలు, గతుకులతోకూడిన రోడ్లు వీటిలో ముఖ్యమైనవి. ఇవి కాకుండా పాదచారుల నిర్లక్ష్యం, వాహనాలలో పరి మితికి మించి ప్రయాణికులను ఎక్కించడం, రోడ్డు నిర్మాణంలో లోపాలు, నిద్ర లేకుండా సుదీర్ఘంగా వాహనాలను నడపడం, కాలం చెల్లిన భద్రతా ప్రమాణాలు లేని వాహనాల్లో ప్రయాణం చేయడం వంటివి ఇతర లోపాలు. అలాగే, ట్రాఫిక్ చిహ్నాలపై అవగాహన లేకపోవడం, వయ స్సు మళ్లిన డ్రైవర్లు, నో పార్కింగ్ జోన్లలో వాహనాలు నిలపడం, స్పీడ్‌బ్రేకర్లపై తెలుపుచారలు గుర్తించకపోవ డం, మలుపుల దగ్గర సైన్‌బోర్డులు ఏర్పాటు చేయకపోవ డం వంటి నిర్వహణ లోపాలు కూడా ప్రమాదాలకు కారణ మవుతున్నాయి. రోడ్డు ప్రమాదాలు కేవలం ప్రాణనష్టాన్ని మాత్రమేకాక, దేశ ఆర్థికవ్యవస్థపై కూడా తీవ్ర ప్రభావం చూపుతాయి. కుటుంబ యజమాని మృత్యువాత పడితే, ఆ కుటుంబాలు తీవ్ర ఆర్థికఇబ్బందులను ఎదుర్కొంటాయి. నైపుణ్యంగలవారు చనిపోతే, వారి సేవలు లభించక దేశ స్థూల జాతీయోత్పత్తిపై ప్రభావం పడుతుంది. సరుకులతో వెళ్తున్నవాహనాలు ప్రమాదానికి గురైతే, యాజమానులు ఆర్థికంగా నష్టపోతారు. వాహనాలు ధ్వంసమై ఉపయోగం కోల్పోతాయి. బీమా సంస్థలకు కూడా భారీగా నష్టం వాటిల్లుతుంది. ప్రమాదాలను నియంత్రించడానికి వ్యక్తులు, అధికారులు, ప్రభుత్వాలు సమన్వయంతో కృషిచేయాలి. వ్యక్తిగతంగా,వాహనదారులు అతివేగంగా వాహనాలునడపరాదు. బ్లూటూత్ మొబైల్ ఫోన్‌వాడుతూ డ్రైవింగ్ చేయరాదు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్,కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్టుధరించాలి. ఒకే విడతలో ఎక్కువ గంటలు ట్రక్కులు నడపకుండా,తగిన విశ్రాంతి తీసుకోవాలి. జన సమూహం ఎక్కువగా ఉన్నచోట, పాఠశాలల వద్ద నిదానంగా వెళ్లాలి. ఎన్‌ఫోర్స్‌మెంట్ పరంగా చూస్తే రహదారుల వెంబడి మరిన్ని స్పీడ్ గన్స్ ఏర్పాటు చేసి, డ్రంక్ అండ్‌డ్రైవ్ తనిఖీలను ముమ్మరం చేయాలి.మౌలిక సదుపాయాలలోభాగంగా స్పీడ్‌బ్రేకర్స్ మీద రేడియం రంగు (తెలుపు చారలు)వేయాలి. అలాగే మలుపుల దగ్గర, ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్నప్రదేశాల్లో సైన్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటుచేయాలి. అంతేకాకుండా మైనర్లకువాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి. మైనర్లు పట్టుబడితే వారిపైనే కాకుండా,ఆ బండి యాజమానులపైనా జరిమానా, లైసెన్సు రద్దు వంటి కఠిన చర్యలు తీసుకోవాలి. లైసెన్స్ విధానాన్ని కఠినతరం చేయాలి. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపేవారిపై జరిమానాతో పాటుగా,5 సంవత్సరాల వరకు కొత్తగా లైసెన్సులు జారీ చేయకూడదు. ఈ చర్యలు కేవలంఅధికారులు,ప్రభుత్వాలు మాత్రమేచేపట్టలేవు. రోడ్డు భద్రత అనేది ప్రతి పౌరుడి బాధ్యత. ●

# ప్రజావాక్కు

## ప్రమాదకర వ్యసనం మద్యం

**మద్యపానం** అనేది కేవలం వ్యక్తిగత అలవాటు కాదు కుటుంబాలను, సమాజాన్ని నాశనంచేసే ప్రమాదకర వ్యసనం. మద్యం వల్ల కలిగే అనర్థాలను దృష్టిలో ఉంచుకుని పలురాష్ట్రాలు నిషేధాన్నిఅమలు చేయడానికి ప్రయత్నించినప్పటికీ,ఆచరణలో సవాళ్లు ఎక్కువగా ఎదురవుతున్నాయి. మద్యం ఆరోగ్యాన్నీ, ఆర్థిక స్థితినీ, మానవ సంబంధాలనూ దెబ్బతీస్తుంది.మద్యానికి బానిసైన వ్యక్తి కుటుంబంలో గృహహింస, ఆర్థిక సంక్షోభం, పిల్లల విద్యా హాని వంటి సమస్యలకు కారణమవుతాడు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేప్రకారం,భారతదేశంలో 25శాతం మహిళలు భర్తల మద్యపాన హింసకు గురవుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం, ఆల్కహాల్ 200కుపైగా వ్యాధులకు కారణమవుతోంది.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## కీర్తి కండూతి

**మణిపూర్‌లో** హింసచెలరేగి ఆ రాష్ట్రం అతలాకుతలమైంది. రెండుతెగల మధ్యజరిగిన గొడవల్లో ఆస్తులు దగ్ధమయ్యాయి. ఎన్నో అమాయక ప్రాణాలు అనంత వాయువుల్లో కలసిపోయాయి. గిరిజన మహిళలు అవమానపాలయ్యారు. కొన్ని నెలలపాటు ఇలాంటి దారుణ ఘటనలు ఆ రాష్ట్రంలో యధేచ్ఛగా జరిగాయి.అయినా మోడీమణిపూర్ వైపు కన్నెత్తి చూడలేదు. అక్కడ జరుగుతున్న హింసను ఖండించలేదు. బాధిత కుటుంబాలను పరామర్శించటం, ఓదార్పు వంటివి చేయలేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆ రాష్ట్ర ప్రజలకు ఎలాంటి సహాయం అందించలేదు. అసలు మణిపూర్ అనే ఒక రాష్ట్రం దేశంలో లేనట్లు అక్కడంతా ప్రశాంత వాతావరణం ఉన్నట్టు ప్రవర్తించారు. మణిపూర్ ప్రజలు సర్వం కోల్పోయి వారు అనాథలుగా మారాక మణిపూర్ గుర్తొచ్చింది.

- మిథునం, హైదరాబాద్

## వైద్యసౌకర్యాలు కల్పించాలి

**మనరాష్ట్రంలో** ఇటీవలజరిగిన ప్రసూతిమరణంపై మంత్రివర్గం స్పందన, అధికారులను అప్రమతం చేసి ,ప్రసవ మరణాలు నివారణకు సత్వర వైద్యం అందించేందుకు కావాల్సిన కృషినిపెంచాలని ఆదేశించారు.ప్రసవం వరకు గర్భిణీ స్త్రీలకు నెలవారీ పరీక్షలు, మందులు ,పౌష్టికాహారంతప్పనిసరి. ఆక్రమంలో వారి ఆరోగ్యం బాగుంటుంది.

- బొల్లోజు మేఘానథం, విశాఖపట్నం

## గోతులమయంగా రహదారులు

**అధ్వానంగా** మారిన రహదారి హనుమకొండ జిల్లా గోపాల్పూర్ చౌరస్తా నుండి గోపాల్పూర్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జంక్షన్ వరకు ఉన్న కిలోమీటన్నర ఉన్న రహదారి అద్వానంగా మారి వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గోపాల్పూర్ ప్రాంతం దినదినంగా ఎంతో అభివృద్ధి చెందుతుంది గోపాల్పూర్ నుంచి జవహర్ కాలనీకి భీమారం కి కోమటిపల్లికి నిత్యం వేలాది వాహనాలు వెళుతుంటాయి వివిధ పనుల నిమిత్తం ఉద్యోగ ఉపాధ్యాయులు వ్యాపారులు జవహర్ కాలని గోపాల్పూర్ భీమారము ప్రాంతంలోని వివిధ కాలనీ లలో ఉంటారు వివిధ పనుల నిమిత్తం హనుమకొండ చౌరస్తాకు బస్టాండ్ కరీంనగర్ భూపాల్ పల్లి జనగాం వెళ్లే ఈ రహదారి గోతుల మయంగా మారింది.

-కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## ఇంకెన్నాళ్లు ఈ ప్రచారం

**శారీరక** దృఢత్వం,ధైర్యం, శౌర్య ప్రతాపాలు, త్యాగగుణం గల వారు సైనికులు. వారు దేశానికి రక్షణగా నిలుస్తారు. దేశానికి సేవచేస్తారు.రాజులు,మహారాజులు చక్రవర్తులు పాలించే కాలంలోను సైనికులు ఇరుగు పొరుగు రాజ్యాలతో యుద్ధాలు చేయవలసి వస్తే ప్రాణాలు లెక్క చేయక శత్రు సైన్యాలతో పోరాడేవారు. తమ శౌర్య ప్రతాపాలతో రాజ్యాన్ని కాపాడేవారు. ఈ ప్రయత్నంలో కొందరు వీర మరణం చెందేవారు. నాటి రాజులు, మహారాజులు చక్రవర్తులు కాలంలోనైనా ప్రధాన మంత్రులు,మంత్రులు పాలనచేస్తున్న ఈ రోజుల్లోనైనా సైనికులు చేసే పనిఅదే. ఆపరేషన్ సింధూర్‌లో కూడా భారతదేశానికి చెందిన త్రివిధదళాలు ఏమీఆశించకుండా తమడ్యూటీ తాము చేశాయి.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## తెలంగాణ రైజింగ్

**రైజింగ్** తెలంగాణలో ఏమి ఉండాలి అని సర్వే చేస్తున్నారు. మంచిదే చేయాల్సిందే. దానికి అనుగుణంగా పాలసీ రూపకల్పన జరుగవలసిందే. ఇందులో ఏమీ సమస్య లేదు. అయితే రైజింగ్ అంటే ఏమిటి వెలిగిపోతోంది అనే కదా అర్థం. వ్యవసాయ ఆధారితం అయిన రంగంలో వెలిగి పోవాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా తయారు కావడానికి కావాల్సిన విధాన నిర్ణయాలుజరగాలి.వ్యవసాయ ఆర్థికనమూనా అమలు కావాలి. ప్రాథమిక రంగం బలంగా ఉంటేనే ఆ రాష్ట్రం ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటుంది. మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలి.

-భారత అవినాష్, జనాగం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

08ATP27_08ATP27.qxd 24-10-2025 PM 10:50 Page 1



## నేడు ఉమ్మడి అనంత జిల్లాలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటన


ధర్మవరంటౌన్, అక్టోబరు 24 ప్రభాతవార్త



రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నేడు రేపు రెండు రోజులపాటు ఉమ్మడి అనంత జిల్లాలో పర్యటన చేపట్టనున్నారు. నేడు ఉదయం 10 గంటలకు అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ లో ఏర్పాటుచేసిన ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం వంటి గంటకు బత్తలపల్లి మండలం డి చెర్లోపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డులు ప్రారంభిస్తారు. మధ్యాహ్నం రెండు గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం నుండి సంస్కృతి సేవాసమితి ఆధ్వర్యంలో మోకాళ్ల శస్త్రచికిత్స కోసం ధర్మవరం నియోజకవర్గానికి చెందిన 25 మంది రోగులను బెంగళూరులోని వైదేహి హాస్పిటల్‌కు పంపేకార్యక్రమంలో పాల్గొంటారు. మూడు గంటలకు ధర్మవరం పట్టణం నాగులభావి వీధి, తేరుబజార్ నందు శ్రీ నాగులభావి గంగమ్మ తల్లిజాతారా కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3:30 నిమిషాలకు ధర్మవరం రూరల్, కత్తె కొట్టాల, పోతులనాగేపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించబోవు బీటి రోడ్లకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 4:00 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం నందు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తారు. అక్టోబర్ 26 ఆదివారం ఉదయం 10:00 గంటలకు అనంతపురంలోని సాయినాథ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.

## రైళ్లలో ప్రయాణించేటప్పుడు ప్రయాణికులు జాగ్రత్తగా ఉండాలి.. టూ టౌన్ సి ఐ.రెడ్డ

ధర్మవరం రూరల్ అక్టోబర్ 24 ప్రభాతవార్త




రైల్వేప్రాంగణంలోఅనుమానితులను తనిఖీ నిర్వహిస్తున్న టూ టౌన్ సిఐ రెడ్డప్ప

రైళ్లలో ప్రయాణించేటప్పుడు ప్రయాణికులు అప్రమత్తంగా జాగ్రత్తగా ఉండాలని సి ఐ రెడ్డప్ప తెలిపారు. ఈ సందర్భంగా సి ఐ రెడ్డప్ప శుక్రవారం తన సిబ్బందితో కలిసి రైల్వే స్టేషను పరిసర ప్రాంతములలో ఆయన తనిఖీలు నిర్వహించారు. అనుమానితులను తనిఖీ చేసి హెచ్చరికలు జారీ చేశారు. సందర్భంగా సిఐ రెడ్డప్ప మాట్లాడుతూ రైల్వే ప్లాట్ఫారం నందు గాని, రైళ్లలో గాని ఎవరైనా అనుమానంగా కనపడితే వెంటనే డైల్ 100 కు ఫోన్ చేయాలని తెలిపారు. అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకోరాదని, విలువైన వస్తువులు, నగలు, పెద్ద మొత్తంలో నగదును తీసుకొని రైల్లో ప్రయాణం మంచిది కాదని ఆయన ప్రయాణికులకు తెలిపారు.

## ధర్మవరంలోని జగనన్న కాలనీలను మున్సిపాలిటిలోకి కలపాలి

**- వైఎస్సార్సీపీ స్టాండ్ స్పష్టంగా చెబుతున్నప్పటికి టీడీపీ నాయకులు రాజకీయం చేయడం బాధాకరం- వైఎస్సార్సీపీ నాయకులు**

ధర్మవరంటౌన్ అక్టోబర్ 24 ప్రభాతవార్త

గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం పేద ప్రజలకు స్వంత ఇంటి కలను సాకారం చేయాలన్న సంకల్పంతో ధర్మవరం పట్టణానికి సమీపంలో జగనన్న కాలనీల పేరిట పోతులనాగేపల్లి, కుణుతూరు, రేగాటిపల్లి పంచాయితీలకు సంభందించిన భూములలో భూసేకణ జరిపి జగనన్న కాలనీలను ఏర్పాటు చేయడం జరిగిందని. ఈ కాలనీలను మున్సిపాలిటిలోకి కలపాలని వైఎస్సార్సీపీ డిమాండ్ చేస్తుంటే అది అర్థం చేసుకోక టీడీపీ నాయకులు మొత్తం పంచాయితీలను కలపాలని ప్రాపగండ చేయడంబాధాకరమని మున్సిపల్ వైస్చైర్మన్ వేముల జయరామిరెడ్డి, కౌన్సిలర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, వార్డు ఇన్చార్జ్ రాయపాటి రామకృష్ణలు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో పాలకవర్గం. సభ్యులు జగనన్న కాలనీలను మున్సిపాలిటిలోకి కలపాలని తద్వారా కాలనీలలో ఇళ్లు నిర్మించుకున్న లబ్దిదారులకు అభివృద్ధి చేసేందుకు మున్సిపాలిటి నిధులు వెచ్చించే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా త్రాగునీరు, సీసీరోడ్లు. డ్రైన్లు నిర్మించాలంటే మున్సిపాలిటి నిధులు తప్ప వేరే అవకాశం లేదన్నారు. జగనన్న కాలనీలలో ప్రస్తుతం నివాసం ఉంటున్న వారు ప్రతి నెలా రేషన్ తీసుకోవాలంటే పట్టణానికి రావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎవరైన గర్భిణులు చికిత్స చేయించుకోవాలంటే ముందు లబ్దిదారులు ఉంటున్న చిరునామా సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ప్రస్తుతం ఓటర్ కార్డు వెరిఫికేషన్ చేసే క్రమంలో పాత చిరునామాలో మాత్రమే ఓట్లు జగనన్న కాలనీలలో ఇళ్లు నిర్మించుకున్న వారికి ఉన్నాయని కొత్తగా డోర్ నెంబర్లు అలాట్ చేయక పోవడంతో వారు ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం కూడా ఉందన్నారు. ప్రజల ఇబ్బందులు గుర్తించే తాము మున్సిపల్ అధికారులకు జగనన్న కాలనీలను మున్సిపాలిటిలో కలపాలని కోరుతున్నప్పటికీ మున్సిపల్ అధికారులు పట్టించుకోక పోవడం దారుణమన్నారు. ధర్మవరం పట్టనానికి సమీపంలో పోతులనాగేపల్లి, కుణుతూరు, రేగాటిపల్లి పంచాయితీల పరిధిలోని భూములలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలను మున్సిపాలిటిలోకి కలపాలని వైఎస్సార్సీపీ డిమాండ్ చేయడం వాస్తవమని అయితే మొత్తం పంచాయితీలను కలపాలని ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా టీడీపీ నాయకులు రెండు రోజుల క్రితం మున్సిపాలిటి కార్యాలయం ఎదుట నిరసన చేసి జగనన్న కాలనీలలోని లబ్దిదారులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. జగనన్న కాలనీలను మున్సిపాలిటిలో కలపకపోతే అభివృద్ధి చేయడం అసాధ్యమన్నారు. టీడీపీ నాయకులు ఈ విషయాన్ని గుర్తించి పార్టీల కతీతంగా మద్దతు తెలిపి ప్రజలకు మంచి చేయాలన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు గజ్జల శివ, రమాదేవి, వార్డు ఇన్చార్జ్ లు షేక్ చాంద్ బాష, బొమ్మన్న. కత్తిపెద్దన్న, చెలిమి పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడాసామాగ్రి పంపిణీ



విద్యార్థులకు క్రీడాసామాగ్రిని పంపిణీ చేస్తున్న టీడీపీనాయకులు

ధర్మవరంటౌన్, అక్టోబరు 24 ప్రభాతవార్త

పట్టణంలోని శివానగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం టీడీపీ నాయకులు క్రీడాసామాగ్రిని పం పిణీచేశారు. పాఠశాల హెచ్ఎం రామేశ్వరరావు రెండు నెలలక్రితం మీ సమస్యమా బాధ్యత కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకుక్రీడాసామాగ్రిలేక ఇబ్బందులు పడుతున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. దీంతో పరిటాలశ్రీరామ్ ఆదేశాల మేరకు శివానగర్ శివాలయ అభివృద్ధికమిటి చైర్మన్ దాసర రంగయ్య రూ.10వేలు క్రీడాసామాగ్రిని సమకూర్చారు. వాటిని టీడీపీ పట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్, దాత రంగయ్య, 7వవార్డు టీడీపీ ఇన్చార్జ్ పల్లపురవీంద్ర, మాజీ కౌన్సిలర్ పామిశెట్టి శివశంకర్, పల్లపు శివశంకర్ పంపిణీచేశారు.

## ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో క్రీడలు



కబడ్డీ ఆట ఆడుతున్న దృశ్యం

గుమ్మఘట్ట అక్టోబర్ 24 ప్రభాత వార్త

మండల కేంద్రము లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుమ్మఘట్ట మండలం లోని క్రీడా మైదానంలో ఎస్జీఎఫ్ బాలబాలికలు క్రీడా పోటీలు ప్రధానోపాధ్యాయులు అబ్బాస్ సర్పంచ్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు 17 సంవత్సరాల లోపు బాలికల కబడ్డీ విభాగంలో జడ్పీహెచ్ఎస్ పూలకుంట విన్నర్ గాను మరియు జడ్.పి.హెచ్.ఎస్ నేత్రపల్లి రన్నర్ గాను గెలుపొందాయి మరియు అలాగే 14 సంవత్సరాలు లోపు బాలికలు జడ్పీహెచ్ఎస్ నేత్ర పల్లి విన్నర్ గాను మరియు జడ్పిహెచ్ఎస్ పూలకుంట రన్నర్ గాను గెలుపొందాయి మరియు బాలుర విభాగంలో 17 సంవత్సరాలు లోపు జడ్.పి.హెచ్.ఎస్ రంగ చేడు విన్నర్ గాను మరియు జడ్.పి.హెచ్.ఎస్ భూప సముద్రం రన్నర్ గాను గెలుపొందాయి మరియు 14 సంవత్సరాల లోపు బాలుర విభాగంలో జడ్పిహెచ్ఎస్ గుమ్మగట్ట విన్నర్ గాను మరియు జడ్.పి.హెచ్.ఎస్ రన్నర్ గాను గెలుపొందారు

## పోలియో పై అవగాహన జాగ్రత్తలే రక్ష

రాయదుర్గం రూరల్ అక్టోబర్ 24 ప్రభాతవార్త:

పోలియో అనేది ప్రమాదకరమైన పోలియో వైరస్ వల్ల వచ్చే సాంక్రమిక వ్యాధి అని, ఇది ముఖ్యంగా ఐదు సంవత్సరాల లోపు పిల్లలను ఎక్కువగా ప్రభావితం చేస్తుందని, పోలియో వైరస్ నాడీ వ్యవస్థను దెబ్బతీసి పక్షవాతం లేదా శాశ్వత వికలాంగత్వం కలిగించే ప్రమాదం ఉందనీ మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్ తెలియజేశారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 24న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ప్రపంచ పోలియో దినోత్సవం సందర్భంగా రాయదుర్గం మండలంలోని మల్లాపురం గ్రామంలో పోలియో నిర్మూలనపై అవగాహన కార్యక్రమం మరియు ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలియో వైరస్ కాలుష్యమైన నీరు లేదా ఆహారం ద్వారా వ్యాపిస్తుందని, చెత్త, మలమూత్రాలు బహిరంగ ప్రదేశాల్లో ఉండడం, చేతులు సబ్బు తో కడుక్కోకుండా భోజనం చేయడం వంటి అలవాట్లు ప్రమాదాన్ని పెంచుతాయని తెలిపారు. పోలియో నివారణకు పుట్టినప్పటి నుంచే పిల్లలకు నిర్దిష్ట వ్యవధిలో పోలియో టీకాలు వేయించడం అత్యంత ముఖ్యమని చెప్పారు. ప్రతి సారి భోజనం ముందు, టాయిలెట్ తరువాత చేతులు సబ్బుతో కడుక్కోవాలి, పరిశుభ్రమైన తాగునీరు వాడాలి, ఆహారాన్ని కప్పి ఉంచాలి, చెత్తను సమర్థంగా పారవేయాలనీ , అలాగే మలమూత్రాలను బహిరంగ ప్రదేశాల్లో వేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో మలేరియా హెల్త్ అసిస్టెంట్లు ఎర్రిస్వామి, శ్రీనివాసులు, సూర్యనారాయణ, ఏఎన్ఎం పార్వతీ ,ఎంఎల్‌హెచ్‌పీ ప్రమీల పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు విస్తృతంగా పర్యటన.

**- ఎమ్మెల్యే ఆదేశాలతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులకు కలవకుండా తగు చర్యలు చేపట్టాం: ఎంపీడీఓదివాకర్, గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యు. హిదయతుల్లా.**



వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన అధికారులు.

అనంతపురం రూరల్, అక్టోబర్ 24 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామపంచాయతీ లోని ప్రశాంతి నగర్, విశ్వశాంతి నగర్ లో గురువారం రాత్రి కురిసిన వర్షానికి నీరు చేరడంతో అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై కాలనీలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించడంతో ఆయన ఆదేశాల మేరకు గురువారం రాత్రి నుంచి పై కాలనీలో విస్తృతంగా పర్యటన చేసి ప్రజలందరికీ నిత్యం అందుబాటులో ఉండి వరదల వలన ఇబ్బందులు పడిన వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి వారందరికీ సౌకర్యాలు కల్పించి ప్రజలందరికీ ఎటువంటి ఇబ్బందులు కలవకుండా తగు చర్యలు తీసుకున్నామని ఎంపీడీవో దివాకర్, కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యు. హిదయ తుల్లా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాలలో విస్తృతంగా పర్యటన చేసి వరద చేరన కాలనీ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిత్యం అందుబాటులో ఉండి వారికి కావలసిన సౌకర్యాన్ని కల్పించాలని ఆదేశించడంతో ఆయన ఆదేశాల మేరకు కాలనీలో విస్తృతంగా పర్యటన చేసి వరుసపు నీరు నిలువ ఉండకుండా జెసిపిలు, హిటాచరులతో శుభ్రం చేయించి వరసపు నీరు ప్రజల ఇళ్లల్లోకి చేరకుండా సునాయాసంగా ముందుకు పోయే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకొని ప్రజలకు ఎటువంటి నష్టం జరగకుండా తగు చర్యలు తీసుకున్నామని, అదేవిధంగా వరదల్లో చిక్కుకున్న 11 మంది ప్రజలను అగ్నిమాప సిబ్బంది ద్వారా రక్షించి వారిని సురక్షిత ప్రాంతాలకు,తరలించడంతోపాటు, వారికి అన్ని రకాల సౌకర్యం కల్పించి, వరదలు నీరు చేరిన కాలనీ ప్రజలకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, మళ్లీ రాత్రికి భోజన సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. వరద నీరు చేరిన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారిని రక్షించడం తమ బాధ్యతని వారు తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన అధికారులు ఆర్డిఓ కేశవ నాయుడు, డిపిఒ నాగరాజు నాయుడు, తాసిల్దార్ హరికుమార్, సీఐ జగదీష్, స్థానిక టిడిపి, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, పంచాయితీ సిబ్బంది, కార్మికులు తదితరులు ఉన్నారు.

## సర్పంచ్ ఎక్కడ..?

**- వరద ప్రభావిత ప్రాంతాల వైపు కన్నెత్తి చూడని గ్రామ సర్పంచ్.**

**- గ్రామంలో సర్పంచ్ ఉన్నట్ల లేనట్లా : వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు**

అనంతపురం రూరల్, అక్టోబర్ 24 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామపంచాయతీ సర్పంచ్ ఎక్కడ అని వరద ప్రభావిత ప్రాంతాల కాలనీ ప్రజలు వాపోడం జరుగుతుంది. గురువారం సాయంకాలం నుంచి కురిసిన వర్షానికి పంచాయతీలోని ప్రశాంతి నగర్, విశ్వశాంతి నగర్ కాలనీలో వరద నీరు చేరడంతో అక్కడ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయాన్ని తెలుసుకున్న జిల్లా మండల అధికారులు వరసకు నీరు చేరిన ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా తగు చర్యలు తీసుకొని వరద నీరు క్రింది ప్రాంతాలకు సురక్షితంగా పోయే విధంగా జెసిపిలు, హిటాచరులతో పని చేయించి నిత్యం వర్షపు నీరు చేరిన కాలనీలో గురువారం రాత్రి శుక్రవారం సాయంకాలం వరకు విస్తృతంగా పర్యటన చేసి ప్రజలకు ఎటు వంటి ఇబ్బందులు కలగకుండా చూశారు. అయితే గ్రామ సర్పంచు మాత్రం వరసపు నీరు చేరిన ప్రాంతాలలో ఎక్కడ పర్యటించిన దాఖలాలు లేవు, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన సర్పంచే వరసకు నీరు చేరిన కాలనీలో కనిపించకపోవడంతో కాలనీ ప్రజలు మేము ఓట్లు వేసి గెలిపించిన గ్రామ సర్పంచు ఎక్కడ అని, గ్రామంలో సర్పంచ్ ఉన్నట్లా లేనట్లా, ఉంటే వరసకు నీరు చేరి మేము ఇబ్బందులు ఎదుర్కొంటున్న సర్పంచు వర్షపు నీరు చేరిన కాలనీలో ఎందుకు పర్యటన చేయలేదని, కాలనీలో వర్షపు నీరు చేరి మేము పడుతున్న కష్టాలు గ్రామ సర్పంచ్ కు అవసరం లేదా అని వరుసపు నీరు చేరిన కాలనీ ప్రజలు వాపోడం జరుగుతుంది.

## చిలకం మధుసూధన్‌రెడ్డికి భద్రత కల్పించండి

**పోలీసులకు హైకోర్టు ఆదేశం**

ధర్మవరంటౌన్, అక్టోబరు 24 ప్రభాతవార్త



చిలకం మధుసూదన్ రెడ్డి (ఫైల్ ఫోటో )

జనసేన పార్టీ రాష్ట్ర ప్రదానకార్యదర్శి చిలకం మధుసూదన్రెడ్డికి భద్రతను (1+1) కల్పించాలని గురువారం ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. చిలకం మధుసూదన్రెడ్డి కుటుంబ నేపథ్యం, రాజకీయ హోదా దృష్టిలో ఉంచుకుని 2020 జూలై 22న ప్రభుత్వం(1+1)భద్రత కల్పించింది. అయితే తరువాత రాజకీయ కక్షతో 2020 సెప్టెంబరు 15న భద్రతను తొలగించారు. అప్పట్లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించగా ప్రభుత్వం భద్రతను కొనసాగించాలని ఆదేశించింది. కానీ తరువాత రాజకీయ కక్షతోనే మళ్లీ 2021 నవంబరు 23న తిరిగి భద్రతను తొలగించారు. దీంతో భద్రతను కొనసాగించేలా పోలీసులను ఆదేశించాలని చిలకం మధుసూదన్రెడ్డి ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించి దాఖలు చేశారు. ఈ కేసు విచారణకు గురువారం స్వీకరించిన జస్టిస్ డాక్టర్ వెంకటజ్యోతిర్మయ ప్రతాప ఆధ్వర్యంలోని ఏకసభ్య ధర్మాసనం చిలకం మధుసూదన్రెడ్డికి (1+1)వ్యక్తిగత భద్రత అధికారులతో భద్రత కల్పించాలని పోలీసులను ఆదేశించారు. కాగా చిలకం మధుసూదన్రెడ్డి జనసేన పార్టీ రాష్ట్ర ప్రదానకార్యదర్శిగా రాయలసీమ ప్రాంతంలోనూ, ధర్మవరం నియోజకవర్గంలో బాధ్యులుగా రాజకీయంగా కీలక పాత్ర పోషిస్తున్నారు.

## కాటి కోటేశ్వర క్షేత్రంలో దుకాణాలకు వేలం నిర్వహించిన ఆలయ అధికారులు



పోలీసుల ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహిస్తున్న ఆలయఅధికారులు

తాడిమర్రి అక్టోబర్ 24 (ప్రభాతవార్త)

మండల పరిధిలో చిల్లవారిపల్లి శ్రీ కాట కోటేశ్వర స్వామి దేవస్థానం నందు గురువారం ఉండి ఆదాయం లెక్కింపు జరిగింది. ఉండి ఆదాయం రూ 9,07,663 రూపాయలుగా నిర్ధారించారు. శుక్రవారం దుకాణాలు నిర్వహించుటకు దేవస్థానం అధికారులు పోలీసులు, గుడి కాపుదారులు, వ్యాపారస్తులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో శుక్రవారం బహిరంగ వేలము నిర్వహించడం జరిగింది. ఈ వేలంలో గుంటూరు జిల్లా కు చెందిన చక్రధర్ వేలంలో తలనీలాలకు రూ 1,50,000/ కు దక్కించుకున్నారు. టెంకాయలు దుకాణం కడప జిల్లా తాతిరెడ్డి పల్లి కి చెందిన శివ కృష్ణారెడ్డి రూ 4,70,500/దక్కించుకున్నారు. గాజులు, బొమ్మల షాపు నిర్వహించుటకు చిల్లవారిపల్లి కు చెందిన జి శివారెడ్డి రూ 25000/ దక్కించుకున్నారు. ఈ ఆదాయం మొత్తాన్ని ఆలయ అకౌంట్లో జమ చేస్తామని చెప్పారు. ఈ బహిరంగ వేళమునకు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వన్నూరు స్వామి, ఈవో బి.ఆర్ వెంకటేశ్వర్లు, పోలీసులు భద్రత ఏర్పాటు చేశారు. ముదిగుబ్బ సీఐ శ్యామ్ రావు ఆధ్వర్యంలో తాడిమర్రి ఎస్ఐ కృష్ణవేణి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వేలంపాటదారులు, పోలీసు సిబ్బంది, మండల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. వేలం పాట సజావుగా జరగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి దేవాదాయ శాఖ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామంలో రోడ్డు కొరత

**ఎమ్మెల్యే సార్ మా గ్రామం వైపు కాస్త చూడరూ..**

రొళ్ల అక్టోబర్ 24ప్రభాతవార్త:



గ్రామంలో రోడ్డు దుస్థితి దృశ్యం

మండలంలోని ఆర్.గొల్లహట్టి గ్రామంలోనీ పై 20ఇండ్లకు రోడ్డు సౌకర్యం కల్పించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు మట్టి రోడ్డులో గుంతలు ఏర్పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత వారం రోజుల నుండి ఎడతెరిపిలేకుండ వర్షాలు కురవడంతో రోడ్డు అద్వాన స్థితికి చెరింది. ఈ రోడ్డు గుండా ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. గుంతలు ఏర్పడి నీరు నిలచి వాహనదారులు, పాదాచారులు ఇ బ్బ ం ద ు ల క ు గురవుతున్నారు. దీంతో ఈ రోడ్డు గుండా ప్రయాణం చెయ్యాలంటేనే జనాలు జంకుతున్నారు. పాఠశాలకు, కళాశాలకు వెళ్లే విద్యార్థులు కిందపడి లేచి ప్రయాణించవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మట్టి లింకు రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఇదే సమస్యపై ఎమ్మెల్యేకు , గ్రీవెన్స్ లో ఆర్డీవోకు కూడా వినతి ఇచ్చామనీ ఆ గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. సమస్యపై స్థానిక అధికారులు గ్రీవెన్స్ లో పెట్టిన లబ్ధిదారునితో గ్రామానికి వచ్చి వినతికి స్పందించినట్లు హడావిడి చేసి అనంతరం ప్రస్తుతానికి రోడ్డు నిర్మాణానికి సరిపడే నిధులు లేవని సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధులు రాగానే రోడ్డు నిర్మాణం చేపడతామని చెప్పి చేతులు దులుపు కున్నారన్నారు. ఇటీవల ప్రభుత్వం మండలనికి రోడ్ల అభివృద్ధి కొరకు రూ.3కోట్లు నిధులు మంజూరు చేసింది. వాటితోనైనా తమ గ్రామానికి తాత్కాలికంగా రోడ్డు వేయించాలని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని ఇటు స్థానిక ఎమ్మెల్యేను కోరుతున్నారు.

## ఈనెల 30న జిల్లా సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల క్రీడా ఎంపికలు

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము) అక్టోబర్ 24 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, విజయవాడ ఆదేశాల మేరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, పుట్టపర్తి వారు సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల జిల్లా స్థాయి క్రీడా ఎంపికలను ఈనెల 30వ తేదీన నిర్వహించనున్నారు. ఈ ఎంపికల్లో అథ్లెటిక్స్, నృత్యం, సంగీతం లఘు నాటకం, చదరంగం, లాన్ టెన్నిస్, హాకీ, టేబుల్ టెన్నిస్, క్రికెట్, కబడ్డీ, క్యారమ్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, ఖో ఖో, వెయిట్ లిఫ్టింగ్ పవర్లిఫ్టింగ్, స్విమ్మింగ్, వాలీబాల్, యోగా, బెస్ట్ ఫిజిక్, రెజ్లింగ్ వంటి క్రీడాంశాలు ఉన్నాయి. ఈ అన్ని క్రీడా విభాగాల ఎంపికలు ధర్మవరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 8 గంటల నుండి ప్రారంభమవుతాయి. షటిల్ బ్యాడ్మింటన్ క్రీడా ఎంపికలు మాత్రం కె వి కె ఇండోర్ స్టేడియం, పెనుకొండ లో అదే తేదీన (30.10.2025) జరుగుతాయి. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల మహిళా మరియు పురుష ఉద్యోగులు తమ శాఖాధిపతుల ద్వారా అవసరమైన దృవీకరణ పత్రాలు పొందిన తరువాత ఎంపికలలో పాల్గొనవలసిందిగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ తెలియజేసింది. జిల్లా స్థాయిలో ఎంపిక కాబడిన ఉద్యోగులు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, ఎన్టీఆర్ జిల్లా మరియు గుంటూరు లో నవంబర్ 05.11.2025 నుండి 08.11.2025 వరకు జరుగు రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలలో పాల్గొనవలసి ఉంటుందనీ జిల్లా స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఉదయ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## సత్యసాయి జయంతి వేడుకలకు కర్ణాటక ముఖ్యమంత్రికి ఆహ్వానం



ముఖ్యమంత్రిని ఆహ్వానిస్తున్న ట్రస్టు సభ్యులు ఆర్జే రత్నాకర్ ,నాగానంద్

పుట్టపర్తి రూరల్ అక్టోబర్ 24 ప్రభాతవార్త : సత్య సాయి బాబా సత్య సాయిబాబా శతవర్ష జన్మదిన వేడుకలకు కర్ణాటక ముఖ్య మంత్రి సిద్ధిరామయ్యను మేనేజింగ్ ట్రస్టీ ఆర్జె రత్నాకర్, ట్రస్ట్ సభ్యులు ఎస్ఎస్ నాగానంద్ ఆహ్వానించారు. శుక్రవారం బెంగళూరులోని ముఖ్యమంత్రి కార్యాలయంలో సిద్ధిరామయ్యను మర్యాదపూర్వకంగా కలిసి, ఆహ్వాన పత్రికను అందజేశారు. నవంబర్ 18 నుండి 23 వరకు సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు జరుగునున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ట్రస్టు సభ్యులతో మాట్లాడుతూ సత్యసాయి సేవలు వెలకట్టలేనివని ప్రత్యేకించి కర్ణాటకలోని కడుగోడిలోని బృందావన్ క్యాంపస్ , వైట్ ఫీల్డ్ లోని హాస్పిటల్ ద్వారా అందిస్తున్న సేవలు ఆదర్శవంతమైన వని ప్రస్తావించారు. ఈ సమావేశంలో ఐ ఎస్ ఎన్ ప్రసాద్ ట్రస్టీలతోపాటు వందిత శర్మ, వినయ్ కుమార్, సత్యసాయి సేవా సంస్థల కర్ణాటక అధ్యక్షుడు వెంకట్ గోసాని । ఉన్నారు

## లైంగిక వేధింపులపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థినులకు జాగ్రత్తలు వివరిస్తున్న పీసీ మల్లికార్జున

డి.హిరెహాళ్ అక్టోబరు 24 ప్రభాతవార్త

పోలీసు అమరవీరుల వారాస్తవంలో భాగంగా విద్యార్థులకు లైంగిక వేధింపులపై బీసీ మల్లికార్జున జాగ్రత్తలు తెలుపుతూ అవగాహన కల్పించారు. శుక్రవారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలోని ఎం జె పి గురుకుల పాఠశాలలో పిసి సచివాలయ మహిళా పోలీస్ శ్వేత తో కలిసి



లైంగిక వేధింపులపై విద్యార్థినులకు ఎస్సే రైటింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

విద్యార్థినులు, మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు తదితర నేరాలపై అవగాహన పరిచారు. ఎంజేపీ గురుకుల పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం అనంతరం ఎస్సే రైటింగ్ నిర్వహించినట్లు గురుప్రసాద్ రెడ్డి తెలిపారు.

## దోమల బెడదతో విద్యార్థుల పాట్లు.. పట్టించుకోని హాస్టల్ సిబ్బంది



సాయంత్రం వేళలో దోమతేరలలో కప్పుకుని చదువుకుంటున్న విద్యార్థులు

పరిగి, అక్టోబర్ 24 (ప్రభాత వార్త)

కోడిగేన హళ్ళి పంచాయతీ పరిధిలో గల బీసీ సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులు దోమల బెడతతో అవస్తలు పడుతూ దోమ తెరలు కప్పుకుని చదువుకుంటున్న దృశ్యం శుక్రవారం వెలుగులోకి వచ్చింది విద్యార్థులే స్వయంగా ఒక పక్క పొగ వేసుకుంటూ మరో పక్క చదువుకుంటున్నారు అక్కడ ఉన్న హాస్టల్ సిబ్బంది చూస్తూ ఉన్నారే తప్ప విద్యార్థుల కోసం పొగ వెయ్యాలని ఆలోచన లేదు .కొంత మంది విద్యార్థులు దోమ తెరలు కప్పుకుంటే ఇంకొంత మంది విద్యార్థులు మాత్రం పుస్తకాలు, చప్పట్లతో దోమలను తరుముతున్నారు చుట్టూ ప్రక్కల వాతావరణం అపరిశుభ్రతతో నెలకొనడంతో పాటు ఏపుగా గడ్డి పెరగడంతో దోమలకు ఆసరాగా మారుతుంది ఇదే విధంగా కొనసాగితే జబ్బుల భారీన పడే అవకాశము లేక పోలేదు విద్యార్థులు చదువును ముందుకు కొనసాగించలేరంటూ స్థానికులు వాపోతున్నారు వందల కిలో మీటర్ల దూరం విద్యార్థులు తల్లి దండ్రులు జీవనం సాగిస్తూ పిల్లలు బాగా చదువుకోని ఉన్నత స్థానానికి చేరుకోవాలనే ఆకాంక్షిస్తే ఈ హాస్టల్ లో మాత్రం దోమలతో విద్యార్థులు సావాసం చేస్తూ ఆసుపత్రి పాలవుతున్నారు ఇక నైనా సంబంధిత అధికారులు హాస్టల్ ను పరిశీలించి సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకోవాలంటూ స్థానికులు వాపోతున్నారు

## అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

పుట్టపర్తి (కల్చరల్), అక్టోబర్ 24, ప్రభాత వార్త

పుట్టపర్తి మండలం ఎనుములపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రదానోపాధ్యాయురాలుగ పనిచేస్తున్న సునీత, మరో ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణలు 2025 సంవత్సరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా మండల ఉపాధ్యాయ బృందం ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి బి ప్రసాద్ మాట్లాడుతూ సునీత మొత్తం సర్వీస్ ఈ మండలంలో పని చేస్తూ పిల్లల విద్యాభివృద్ధికి పాఠశాలల వసతుల కల్పనకు ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఈమే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు అన్నిరకాల అర్హురాలని తెలియచేశారు. కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు గ్రహీత వెంకట రమణ, ఏనుముల పల్లి ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రఫీలు, సునీత అందించిన సేవలు కొనియాడారు. మండలంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయ బృందం సునీత వృత్తి పట్ల విద్యార్థుల పట్ల నిబద్ధతను గుర్తుచేసుకున్నారు. ఆమె మరిన్ని అవార్డులు పొందాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు విద్యార్థులు ఎంపిక

**కొత్తచెరువు అక్టోబర్ 24 ప్రభాతవార్త.**



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం గోపాల్ వ్యాయామ ఉపాధ్యాయులు దృశ్యం.

శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో అండర్ 17 జిల్లా స్థాయి హాకీ పోటీలు వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేశు రామకృష్ణ. తదితరులు నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో హాకీ పోటీలలో పాల్గొన్న విద్యార్థులలో కొత్తచెరువు బాలుర ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు సాధిక్ మరియు నవదీప్ లు అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారు ఈ సందర్భంగా వారిని బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ అభినందించారు. అలాగే రాష్ట్ర స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో గెలిచే విధంగా విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు.

## విగ్రహాల ఏర్పాటు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి-జడ్పిటిసి, కన్వీనర్



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పిటిసి, కన్వీనర్

**అగళి, అక్టోబర్ 24 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అగళిలో గత శుక్రవారం రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస , సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి తెలిపారు. 27న జరిగే మడకశిర మండలం బేగార్లపల్లిలో విగ్రహాలను ప్రతిష్ఠాపన చేస్తారని ఈ కార్యక్రమానికి అగళి మండలం నుంచి అత్యధికంగా న ఆయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బసవరాజు, మాజీ సర్పంచు శివలింగప్ప, మల్లేష్, గోవిందు, రాజ్‌గోపాల్, గురునాథ్, రెడ్డి, హనుమప్ప, లింగరాజు, కృష్ణప్ప, నరసింహమూర్తి, తదితరులు హాజరయ్యారు.

## మెడికల్ మరియు చిన్నపిల్లల క్లినిక్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ

**అమరాపురం అక్టోబర్ 24 ప్రభాతవార్త**




మండల కేంద్రమైన అమరాపురం లోని గురు కృప కాంప్లెక్స్ నందు శుక్రవారం గౌడన కుంట గ్రామానికి చెందిన బుడగిర మంజునాథ్ నూతనంగా ఏర్పాటు చేసిన సిద్ధ రామేశ్వర మెడికల్, జనరల్ షాప్ మరియు కిరణ్ చిన్నపిల్లల క్లినిక్ ను మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ ఎంబిబిఎస్ ఎండి వీరిచే చిన్నపిల్లలకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు వైద్య సేవలను మరియు ఇతర సాధారణ వ్యాధులు చికిత్సలు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు బుడగిర మంజునాథ్ మరియు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాజీ జెడ్పిటిసి కె నరసింహమూర్తి, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప, మండల క్లస్టర్ కన్వీనర్ నవీన్ కుమార్, మండల క్లస్టర్ కో కన్వీనర్లు మంజు తారక్, చెన్నప్ప, పార్లమెంట్ పార్లమెంట్ తెలుగుయువత ఉపాధ్యక్షుడు రఘు, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, సీనియర్ నాయకుడు, మారుతి ప్రసాద్, యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, సింగల్ విండో డైరెక్టర్ దాదా పీర్ ,మాజీ సర్పంచ్ శకునప్ప,మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, తమ్మ రాయప్ప, వివేక్, మాజీ డీలర్ శ్రీనివాస్, చెరువు సంఘం అధ్యక్షుడు శివరామప్ప, మాజీ ఎంపిటిసి శివకుమార్ ,గొల్ల మారనపల్లి రామచంద్రప్ప, మాజీ ఎంపీపీ రామిరెడ్డి ,డీలర్ నాగరాజు, చెన్న బసప్ప, బి ఎస్ నాగరాజు, భరత్, మాజీ సర్పంచ్ ప్రకాష్,మాజీ సర్పంచులు పాండు,చంద్రప్ప, చంద్రశేఖర్ గుప్తా, మాజీ ఎంపీటీసీ చంద్రప్ప, లింగరాజు, దేవగానపల్లి మంజునాథ్ యాదవ్, వీరప సముద్రం కృష్ణమూర్తి,,మాజీ సర్పంచ్ ప్రకాష్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు అరికట్టడానికి చర్యలు తీసుకోండి

**సోమందేపల్లి అక్టోబర్ 24 ప్రభాత వార్త**



కొత్తపల్లి క్రాస్ లో ధర్నా చేస్తున్న వివిధ కాలనీ వాసులు

మండలం కేంద్రంలోని కొత్త పల్లిక్రాస్‌లో వాహనాలు రాకపోకలు అధికమైన అందుకోసం నాలుగు రోడ్లు కలుస్తున్న సందర్భంగా వాహనాలు రాకపోకలు జరగడం అదే కోవలం గోవులు ఎక్కువ శాతం తిరగతుండడం విద్యార్థులు పాఠశాలలకు వెళ్లే తరుణంలో ప్రమాదాలు జరిగే సూచనలు అధికంగా ఉన్నాయని అందుకోసం ప్రమాదాల నియంత్రణ కోసం స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసి ప్రమాదాలు నివారించాలన్నారు వివిధ కాలనీవాసులు డిమాండ్ చేశారు ,శుక్రవారం కొత్తపల్లి క్రాస్ లో ప్రజలు రోడ్డుపై కూర్చొని,నాలుగు కూడలి సర్కిల్లో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, ఎప్పుడు రద్దీగా ఉండే ఈ సర్కిల్‌లో స్పీడ్‌బ్రేకర్లు లేనందున రోజు ప్రమాదాలు జరుగుతున్నాయని, పశువుల వలన ఎక్కువ ప్రమాదాలు జరిగి ఎంతో మంది ఆసుపత్రుల పాలు అవుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు,సంబంధిత అధికారులు పశువుల యజమానులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి,పశువులను కట్టడి చేయాలన్నారు,అదేవిధంగా ఆర్అండ్‌బి అధికారులు వేంటనే చర్యలు చేపట్టి,స్పీడ్ బ్రేకర్లు వేయించాలి అధికారులను కోరారు, స్పందించకుంటే ధర్నాలు ఉధృతం చేస్తామన్నారు,ఈ కార్యక్రమంలో ఆంజనేయులు ,హనుమంతు, చంద్ర ,వెంకటేష్, కుమార్, బాబు, శీన, అంజి, వెంకటేష్, కులాయి, మారుతి, తదితర వివిధ కాలనీవాసులు పాల్గొన్నారు.

## హంద్రీనీవా కాలువ పనులను అడ్డగించిన రైతు

**పరిహారం చెల్లించి పనులు చేయాలంటున్న రైతు**

**గుడిబండ అక్టోబర్ 24 ప్రభాతవార్త**

మండల పరిధిలోని హిరేతుర్పి గొల్లహట్టి గ్రామానికి చెందిన రైతు చిత్తప్ప హంద్రీనీవా కాలువ కోసం తన 6 ఎకరాల భూమిని కోల్పోయాడు. ఇంతవరకూ ఆ భూమికి సంబంధించి ప్రభుత్వం నుండి పరిహారం అందలేదు.ఇటీవల హంద్రీనీవా కాలువ పనులు జరుగుతుండటంతో తమకు భూ పరిహారం చెల్లించి పనులు చేపట్టాలని చిత్తప్ప కుటుంబ సభ్యులు పనులు చేస్తున్న యంత్రాలను అడ్డగించారు. దీంతో హంద్రీనీవా కాలువ కోసం భూములు కోల్పోయి సంవత్సరాలు గడిచినా ప్రభుత్వం నుండి పరిహారం అందకపోవడంతో ఎవరిని సంప్రదించాలో తెలియక రైతులు సతమత మవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందేవిధంగా చొరవ చూపాలని రైతులు కోరుతున్నారు.

కాలువ పనులను అడ్డగించిన రైతు



## ఈనెల 28న వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో ప్రజాఉద్యమంతో భారీ నిరసన

**ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పిలుపు**



ప్రజాఉద్యమం ప్రచార పోస్టర్లను విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామి రెడ్డి

**ధర్మవరం టౌన్ అక్టోబర్ 24 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో ప్రైవేటీకరణకు యత్నించడం దారుణమని, ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేఖంగా వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని ఈనెల 28న ప్రజా ఉద్యమం పేరిట పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నామని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్సీపీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజా ఉద్యమం ప్రచార పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్రెడ్డి ఎంతో ముందు చూపుతో 17మెడికల్ కాలేజీలు నిర్మాణానికి చర్యలు చేపట్టారన్నారు. వాటిలో కొన్ని మెడికల్ కాలేజీలు సైతం నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధమయ్యాయన్నారు. ప్రభుత్వం మారి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరంచేసే ఈవిధానానికి నిరసనగా వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో ఇప్పటికే కోటి సంతకాల సేకరణ చేపట్టి గవర్నర్, రాష్ట్రపతికి పంపడం జరుగుతోందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందకుండా పోతాయన్నారు. ప్రజా ఆరోగ్య వ్యవస్థ క్షీణిస్తుందన్నారు. తక్షణం ప్రభుత్వం పునరాలోచించి ప్రభుత్వం అధ్వర్యంలోనే మెడికల్ కాలేజీలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శిలు పెద్దిరెడ్డి శ్రీనివాస్, ప్రచార విభాగం రాష్ట్ర కార్యదర్శి చెలిమిరామయ్య, మున్సిపాలిటి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందమూరి నారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, చిగిచెర్ల ప్రభాకర్రెడ్డి, కౌన్సిలర్లు గజ్జల శివ, వార్డు ఇన్చార్జ్ లు, నాయకులు షేక్ చాంద్ బాషా, రాయపాటి రామకృష్ణ. కత్తి పెద్దన్న, చెలిమి పెద్దన్న, బడన్నపల్లి కేశవరెడ్డి, బెస్త వెంకటరమణ, బొమ్మన్న, గుండా ఈశ్వరయ్య, మైనార్టీ నాయకులు సుభాన్, అమీర్ బాషా, ఎస్సీ, ఎస్టీ సెల్ నాయకులు దేవరకొండ రమేష్, చౌడప్ప, బడన్నపల్లి నర్సింహులు, వైఎస్సార్ విద్యార్థి విభాగ్ రాష్ట్ర అధికార ప్రతినిధి అమర్ నాథ్ రెడ్డి,పురుషోత్తం రాయల్, రెడ్డి వారి రాజవేఖరెడ్డి, కునుతూరు దివాకర్రెడ్డి, రేగాటిపల్లి అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## మద్దనకుంటలో 8 లక్షల త్రాగునీటి పథకం ప్రారంభం



త్రాగునీటి పథకం ప్రారంభం దృశ్యం

**అమరాపురం అక్టోబర్ 24 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మద్దనకుంట గ్రామం నందు 8 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కాలనీ కాలోని వద్ద ఏర్పాటుచేసిన నూతన త్రాగునీటి పైప్ లైన్ మరియు త్రాగునీటి బోర్ వేల్ నందు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి స్విచ్ ఆన్ చేసి శుక్రవారం త్రాగునీరు అందించారు.నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి దాదాపు 200 పైగా ప్రతి గ్రామంలో త్రాగునీటి ఎద్దడి నివారణ కోసం బోర్లు వేసినట్లు మాజీ ఎమ్మెల్సీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప, మండల క్లస్టర్ కన్వీనర్ నవీన్ కుమార్, మండల క్లస్టర్ కో కన్వీనర్లు మంజు తారక్, చెన్నప్ప, పార్లమెంట్ పార్లమెంట్ తెలుగుయువత ఉపాధ్యక్షుడు రఘు, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, సీనియర్ నాయకుడు, మారుతి ప్రసాద్, యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, టైల్స్ నాగభూషణ్, సింగల్ విండో డైరెక్టర్ దాదా పీర్ ,మాజీ సర్పంచ్ సెకునప్ప, టిడిపి పంచాయతీ కన్వీనర్ రవి ప్రకాష్,మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, బూత్ కన్వీనర్ ఈరలింగప్ప,యంజారప్ప, వీర క్యాతరాయప్ప, తమ్మ రాయప్ప, వివేక్, మాజీ డీలర్ శ్రీనివాస్, శివరామప్ప, మాజీ ఎంపిటిసి శివకుమార్ ,గొల్ల మారనపల్లి రామచంద్రప్ప, మాజీ ఎంపీపీ రామిరెడ్డి ,డీలర్ నాగరాజు, చెన్న బసప్ప, బి ఎస్ నాగరాజు, సప్లయర్ రఘు, మాజీ ఎంపీటీసీ చంద్రప్ప, లింగరాజు, దేవగానపల్లి మంజునాథ్ యాదవ్, వీరపసముద్రం కృష్ణమూర్తి,,మాజీ సర్పంచ్ ప్రకాష్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్యదర్శిగా దేవా నరసింహులు యాదవ్



దేవా నరసింహులు యాదవ్ ను సన్మానిస్తున్న తెదేపా నాయకులు

**సోమందేపల్లి అక్టోబర్ 24 ప్రభాతవార్త**

నియోజకవర్గం గోరంట్ల మండలం మల్లాపల్లి పంచాయతీ కొత్తపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పార్లమెంట్ కార్యదర్శి,దేవా నరసింహప్పయాదవ్ కు అఖిలభారత యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా పట్టణంలోని పార్లమెంటు సభ్యుల కార్యాలయంలో ఆయనకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు తమపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర అఖిలభారత యాదవ సంఘం తమకు ఈ పదవిని ఇచ్చినందుకు యాదవుల ఐక్యత కోసం బలోపితం కోసం అహర్నిషల కృషి చేస్తానని అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి సందర్భంగా కృతజ్ఞతలను తెలియజేశారు ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి అల్లుడు శశి భూషణ్ పటేల్ ,వేణు , తదితర నాయకులు ఉన్నారు.

## కర్నూలు హైవేలో బస్సు దగ్ధం అత్యంత బాధాకరం...

**ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.**

**మడకశిర టౌన్ అక్టోబర్ 24 ప్రభాతవార్త**



ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి (ఫైల్ ఫోటో)

తెల్లవారు జాము న కర్నూలు వద్ద ప్రైవేటు బస్సు దగ్ధం అయిన ఘటన తీవ్రంగా కలచివేసిందిఅని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చరవాణి ద్వారా ప్రభాతవార్తతో మాట్లాడుతూ ప్రయాణికులు క్షేమంగా తమ గమ్యస్థానాలకు వెళ్లాల్సిన వారు బస్సులో బుగ్గిపాలు కావడం అత్యంత బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తున్నామ న్నారు.అత్యవసర మార్గం ద్వారా ప్రాణాలతో బయటపడిన క్షతగాత్రులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము.అని వారు ప్రకటనలో పేర్కొన్నారు.

## విజేతలకు బహుమతుల ప్రదానం

**ధర్మవరంటౌన్, అక్టోబరు 24 ప్రభాతవార్త**



వక్తృత్వపు, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులు

నవంబరు 26 రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు మండలస్థాయిలో నిర్వహించిన వక్తృత్వపు, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఎంఈఓలు శుక్రవారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాలలో ప్రదానం చేశారు. ఈ పోటీల్లో బీఎస్ఆర్ బాలికల ఉన్నతపాఠశాలలో చదువుతున్న సుమీయ బీఎస్ఆర్ బాలుర ఉన్నతపాఠశాలలో జస్వంత్, శాంతినగర్‌లోని ఉన్నతపాఠశాలకు చెందిన గణేశ్‌లు ప్రతిబ కనబరచినట్టు ఎంఈఓ1.2లు రాజేశ్వరి, గోపాలానాయక్ లు తెలిపారు. వీరుత్వరలోజరిగే నియోజకవర్గస్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల హెచ్ఎం రామకృష్ణ ఉపాధ్యాయలు కుళ్లాయప్ప, శ్రీనివాసులు. ప్రేమాసాగర్‌లు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో చేనేత కార్మికుడు ఆత్మహత్య

**బత్తలపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త**



ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న నాగరాజు

మగ్గానికి చీరతో ఉరి వేసుకుని ఓ చేనేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పోట్లమరి గ్రామంలో చోటుచేసుకుంది. బాధితులు, పోలీసులు తెలిపిన సమాచారం మేరకు మండలంలోని పోట్లమర్రి గ్రామానికి చెందిన శ్రీశైలం నాగరాజు (38) గ్రామంలో మగ్గం నేసుకుంటూ, చిల్లర దుకాణం పెట్టుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో తన అవసరాల నిమిత్తం తెలిసిన వాళ్ల దగ్గర దాదాపు రూ. 8లక్షల దాకా అప్పులు చేసినట్లు తెలిపారు. మగ్గం నేస్తూ వచ్చే డబ్బులతో అప్పులు తీర్చలేకపోయానని బాధపడుతూ మద్యంకు బానిసైపోయాడన్నారు. ఈ నేపథ్యంలో భార్య లక్ష్మీతో అప్పు ఎలా తీర్చాలని మధన పడుతున్నట్లు తెలిపారు. భార్య ధైర్యం చెబుతూ వస్తున్నట్లు తెలిపారు. అయితే గురువారంరాత్రి వర్షంఎక్కువగారావడంతో నాగరాజు తన భార్యను. కుమారులు మణికంఠ, గణేష్లను స్వగ్రామంలోనే ఉంటున్న అత్తవాళ్ల ఇంటికి పడుకునేందుకు వెళ్లమని చెప్పి ఇంట్లో ఒక్కడే పడుకొని ఉన్నట్లు తెలిపారు. ఇల్లు పాడుబడడంతో కూలుతుందన్న ఉద్దేశంతో పంపాడని కుటుంబ సభ్యులు భావించారన్నారు. శుక్రవారం తెల్లవారుజామున కుమారులు ఇంటి దగ్గరకై తలుపులు తీయడానికి ప్రయత్నించగా ఇంటితలుపులు తీయకపోయేసరికి ఆ విషయాన్ని తన తల్లికి, పెద్దనాన్నకు తెలపగా వారు కలిసి ఇంటి తలుపులు తెరిచి చూడగా నాగరాజు మగ్గం దూలానికి చీరతో ఉరివేసుకొని విగతజీవిగా పడిఉండడంతో బోరున విలపించారు. స్థానికులు వచ్చి మృతదేహాన్ని కిందకు దించారు. సమాచారం అందుకున్న బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్ ఆదేశాల మేరకు ట్రైనీ ఎస్ ఐ ప్రసన్న, ఎఎస్ఐ సోమశేఖర్ మూర్తి తమ సిబ్బందితో గ్రామానికి చేరుకుని మృతుని భార్యతో వివరాలను ఆరా తీశారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు. పోస్టుమార్థం నిమిత్తం మృతదేహాన్ని దర్మవరం. ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నిరుపేదప్రభుత్వమే చేనేత కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వమే అదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కర్నూలు జిల్లాలోని అగ్ని ప్రమాధ ఘటన అత్యంత బాధాకరం





మాట్లాడుతున్న కుంచటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ

**మడకశిర అక్టోబర్ 24 ప్రభాతవార్త:**

కర్నూలు జిల్లాలోనీ చిన్నటేకూరు 44 వ జాతీయ రహదారిపై జరిగిన ఘోర అగ్ని ప్రమాద ఘటనలో 22 మంది మృతి చెందారనే వార్త నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఇది అత్యంత బాధాకరమని రాష్ట్ర కుంచటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీ నారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణీకులు క్షేమంగా వారి వారి గమ్యస్థానాలకు చేరాల్సిన వారు బస్సు లో కాలిపోవడం అత్యంత బాధాకమని అన్నారు. ఈ ఘటనలో చనిపోయిన వారి కుటుంబాలకు సంతాపాన్ని వ్యక్తం చేశారు. మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని పార్థిస్తున్నానని అన్నారు. అత్యవసర మార్గం గుండా ప్రాణాలతో బయట పడిన క్షతగాత్రులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఆరోగ్య సూత్రాలతో చిన్నారులకు రక్షణ

**పెనుకొండ అక్టోబర్ 24 ప్రభాతవార్త**



వైద్యులను సత్కరిస్తున్న దృశ్యం

బడి పిల్లల ఆరోగ్యానికి సరైన జాగ్రత్తలతోనే రక్షణ అని శ్రీ సత్య సాయి జిల్లా చిన్న పిల్లల వైద్యుల సమాఖ్య అధ్యక్షులు, హిందూపురం ప్రభుత్వఆసుపత్రి రిటైర్డ్‌సూపరిడెంట్ డాక్టర్‌కేశవులు పేర్కొన్నారు. 34వసంకల్ప్ సంపూర్ణ స్వాస్థ్య బడి పిల్లల జాతీయ ఆరోగ్య అవగాహనా కార్యక్రమం పెనుకొండ పట్టణం లోని గ్లోబల్ జెన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల నందు శుక్రవారం పాఠశాల చైర్మన్ శ్రీనివాసులు, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక చిన్న పిల్లల వైద్యులు, సమాఖ్య సభ్యులు డా. గురు వరుణ్, డా. వర్ష హాజరయ్యారు. డాక్టర్లు మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యానికి ఇంటిలో అమ్మ చేసిన ఆహారం మాత్రమే భుజించడం ఉత్తమమని, ఆరోగ్యానికి హానికరమైన రంగు, రుచి, వాసన ఇచ్చే కెమికల్స్ వున్న ఆహారం, శీతల పానీయాలు, అధిక మోతాదులో షుగర్ కలిపివున్న పళ్ళ రసాలు(పండ్లు తినాలి ). అధిక క్రొవ్వు వున్న జంక్ ఆహారానికి దూరంగా ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్ కు దూరంగా (రోజుకు 2 గంటలు మించకుండా) ఉండాలని, రాత్రి 10 గంటలకెల్లా నిద్రకు ఉపక్రమించాలని మానసిక ఆరోగ్యం కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలు మొదలగు విషయాలు సవివరముగా పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు.

## కుల బహిష్కరణపై అధికారుల్లో చలనం లేకపోవడం దారుణం..!

**-విలేఖరుల సమావేశంలో ప్రజా, కుల సంఘాల నాయకులు**

**-బాధితుడు జోగి వెంకటేష్‌తో సమస్య పూర్వాపరాలపై ఆరా**

**ఉరవకొండ, అక్టోబర్ 24 ప్రభాతవార్త**



విలేఖరులతో మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులు

ఉరవకొండ పట్టణంలో జోగి వెంకటేష్ కుటుంబంతోపాటు మరో 30 కుటుంబాలను కుల పెద్దలు కొందరు కుల బహిష్కరణ చేసిన అంశంపై జిల్లా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు జె.మస్తానయ్య, పౌర హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి ఆదినారాయణ, ఏపీ సంచార జాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వై.శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.కుళ్లాయప్ప, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఇందిరాదేవి వాపోయారు. శుక్రవారం వారు బాధిత జోగి వెంకటేష్‌ను పరామర్శించిన అనంతరం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్దగల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహంవద్ద విలేఖరులతో మాట్లాడారు. పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలో నివాసముండే జోగి వెంకటేష్ ఎంసీఏ చదువుకున్న తన కుమారుడికి కర్నాటక రాష్ట్రంలోని ఒక గ్రామానికి చెందిన జోగి కులానికే చెందిన చదువుకున్న కుటుంబం నుండి చదువుకున్న అమ్మాయితో పెళ్లి చేయడానికి పెద్ద సమక్షంలో నిశ్చితార్థం చేయడం కులం కట్టుబాట్లు తప్పడం ఎలా అవుతుందని ప్రశ్నించారు. సంచార జీవనంలో ఉన్న కుటుంబాల నుండే పెళ్లి చేసుకోవాలని వేరే ప్రాంతం నుండి అమ్మాయిని ఎలా చేసుకుంటారని తప్పుపట్టి జోగి వెంకటేష్ కుటుంబతోపాటు అతన్ని అనుసరిస్తున్న మరో 30 కుటుంబాలను కుల బహిష్కరణ చేయడం అనాగరికం అన్నారు. కులం కట్టుబాట్లు తప్పకపోయినా లేనిపోని నిబంధనలు పెట్టి కుల, సామాజిక బహిష్కరణలు చేయడం సరైంది కాదన్నారు. ఈ సంఘటన జరిగి 15 రోజులు గడిచిపోయినా జోగి వెంకటేష్, అతన్ని అనుసరిస్తున్న కుటుంబాలను వెలివేసిన పెద్దమనుషులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విస్మయానికి గురి చేస్తోందన్నారు. నేటి ఆధునిక సమాజంలో కుల బహిష్కరణలు జరుగున్నాయంటే ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఇలాంటి ఘటనను సీరియస్‌గా తీసుకోకపోవడమే కారణమన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఎస్పీ ఈ కుల బహిష్కరణ ఘటనపై వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపి కుల బహిష్కరణ చేసిన కుల పెద్దలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి అందరూ కలిసి మెలిసి స్వేచ్ఛగా జీవనం సాగించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## ఏపీటీఎఫ్ ఉరవకొండ మండలశాఖ నూతన కార్యవర్గం ఎన్నిక

**-అధ్యక్షులుగా టి.వేణుగోపాల్, కార్యదర్శిగా ఏళ్ళ భువనేశ్వరచౌదరి**

**ఉరవకొండ, అక్టోబర్ 24 ప్రభాతవార్త**



మండలశాఖ అధ్యక్షులుగా టి.వేణుగోపాల్



ప్రధాన కార్యదర్శి ఏళ్ళ భువనేశ్వరచౌదరి

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) ఉరవకొండ మండలశాఖ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఫెడరేషన్ నూతన అధ్యక్షులుగా టి.వేణుగోపాల్, కార్యదర్శిగా ఏళ్ళ భువనేశ్వరచౌదరి ఎన్నికయ్యారు. పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మండలశాఖ సర్వసభ్య సమావేశంలో ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు సాకే భాస్కర్, మండలశాఖ అధ్యక్షులు డి.పాండురంగ, ప్రధాన కార్యదర్శి బి.సి. ఓబన్న ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండలశాఖ గౌరవాధ్యక్షులుగా రెడ్డి లోకేష్, అధ్యక్షులుగా టి.వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శిగా ఏళ్ళ భువనేశ్వరచౌదరి, గౌరవ సలహాదారుగా ఒ.కె.వెంకటేష ప్రభు, జిల్లా కౌన్సిలర్లుగా బి.సి.ఓబన్న, బి.చంద్రశేఖర్, ఎం.శ్రీనివాసులు, టి.సలీంభాషా, కె.రాముడు, ఎం.లలిత, డి.పాండురంగ, ఎస్.రామకృష్ణ, టి.నరసింహులు, ఎం.ఆదినారాయణ, పి.భాగ్యమ్మ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టి.వేణుగోపాల్, ఏళ్ళ భువనేశ్వరచౌదరి మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం ఒక డీఏ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇంకా అనేక పెండింగ్ సమస్యలు, ఆర్థిక బకాయిలు విడుదల చేయాలని, సర్వీసులో ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు వచ్చేలా ప్రభుత్వం సుప్రీం కోర్టులో రివ్యూ పిటీషన్ వేయాలని, సీపీఎస్ రద్దు చేయాలని, 2003 డీఎస్సీ వారికి పాత పింఛన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు టి.తిమ్మప్ప, తలారి గోపాల్, ఎం.మహేశ్వరప్ప, కళ్యాణ్‌కుమార్‌గౌడ్, టి.నాగరాజు, పంపాపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రంలో ప్రసవం.. పుట్టిన బిడ్డకు టీకాలు వేస్తున్న ఆరోగ్య సిబ్బంది

**అగళి, అక్టోబర్ 24 ప్రభాతవార్త**




పుట్టిన బిడ్డకు టీకాలు వేస్తున్న సూపర్‌వైజర్ ఏఎన్ఎం, తదితరులు

అగళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సవిత అనే మహిళకు ప్రసవం జరిగింది. పుట్టిన బిడ్డకు పోలియో, ఇసిజి, ఎబిటైటిస్ బి, విటమిన్ కె వీటన్నింటిని పుట్టిన బిడ్డకు వ్యాక్సినేషన్ చేశారు. పేదలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవం చేయించుకుంటే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పుట్టిన బిడ్డకు ఏఏ వ్యాక్సిన్లు వేయాలో వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వ్యాక్సిన్ వేసిన వారిలో సూపర్‌వైజర్ జయమ్మ, ఏఎన్ఎం మంజుళ, సిబ్బంది నాగమణి, శివమ్మ, శోభరాణి, ఆశావర్కర్లు లక్ష్మి తదితరులు ఉన్నారు.

## ఆ నలుగురు సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**గుంతకల్లు, అక్టోబర్ 24 ప్రభాతవార్త**



చెక్కును అందజేస్తున్న మంజుల వెంకటేష్

ఆ నలుగురు సేవాసమితి ఆధ్వర్యంలో గురువారం ఓ యువతికి 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందించి దాతృత్వం చాటుకున్నారు. కొనకొండ్ల గేటు దగ్గర గుడారాల్లో నివాసం ఉంటున్న తల్లీ, తండ్రి లేని యువతికి పెళ్లి కుదిరింది. ఆర్థిక పరిస్థితి బాగలేకపోవడంతో ఆమె పెదనాన్న ఆ నలుగురు సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంజుల వెంకటేష్‌ను సంప్రదించారు. స్పందించిన ఆయన ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు చక్రపాణి, కార్యదర్శి మొండ్ల కేశవ, సాయి, వంశీ పాల్గొన్నారు.

09ATP27_09ATP27.qxd 24-10-2025 PM 10:48 Page 1



# రాబోవు సర్పంచు ఎన్నికల దృష్ట్యా కొత్త ఎస్ఐ నియామకం

### - పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ప్రదీప్‌రాజ్

అగళి, అక్టోబర్ 24 ప్రభాతవార్త



పదవీ బాధ్యతలు చేపడుతున్న ఎస్ఐ ప్రదీప్‌రాజ్

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అవగాహన తెచ్చుకోవాలన్న ఉద్దేశ్యంతో అగళికి కొత్త ట్రైనీ ఎస్ఐగా ప్రదీప్‌రాజ్‌ను అగళి పోలీస్‌స్టేషన్‌కు నియమించారు. ఎస్పి ఆదేశాల మేరకు ప్రదీప్‌రాజ్ పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ప్రదీప్‌రాజ్ మూడు నెలలు అమడగూరు పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వర్తించారు. పిటిసి అనంతపురంలో 12 నెలలు బేసిక్ ట్రైనింగ్ తీసుకున్నారు. ఒక నెల కర్నూలు బెటాలియన్‌లో పని చేశారు. పార్వతి పురం విజయనగరంలో ఒక నెల ఎక్స్ట్రిమిస్ట్‌గా పని చేశారు. మరో రెండు నెలలు గ్రేహౌంట్స్ శిక్షణ వైజాగ్‌లో తీసుకున్నారు. అక్కడి నుంచి సత్యసాయి జిల్లాకు ఎస్ఐగా వచ్చినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అమడగూరు ఎస్ఐగా 3 నెలలు విధులు నిర్వహించి, రాబోవు సర్పంచు ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్తగా అగళి మండలంపై అవగాహన కలగడం కోసం ఎస్పి నియమించినట్లు వారు తెలిపారు. పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రభాతవార్తతో మాట్లాడుతూ..ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రశాంతంగా విధులు నిర్వహిస్తానని, ఇక్కడ రోడ్డు ప్రమాదాలు గతంలో ఎక్కువ జరిగాయని, ట్రాఫిక్ రూల్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అసాంఘీక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని, ఆన్‌లైన్ గేమింగ్, ఆన్‌లైన్ మట్కా, పేకాట జూదం లాంటి వాటిని అరికడతామని ఈ సందర్భంగా నూతన ఎస్ఐ తెలిపారు.

# కానిస్టిట్యూషన్‌లెవెల్‌కు విద్యార్థుల ఎంపికపై హర్షం

అగళి, అక్టోబర్ 24 ప్రభాతవార్త



విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈఓలు

కానిస్టిట్యూషన్ లెవెల్‌కు ముగ్గురు విద్యార్థుల ఎంపిక య్యారని ఎంఈఓ-1 కృష్ణమూర్తి రాజు, ఎంఈఓ-2 చంద్రశేఖర్‌నాయుడు తెలిపారు. అగళి ఆదర్శ పాఠశాల మొదటి స్థానం, ఇరిగేపల్లి ఉన్నత పాఠశాల రెండవ స్థానం, మూడవస్థానంలో ఇనగలూరు ఉన్నత పాఠశాల మండల లెవెల్ రాజ్యాంగ దినోత్సవ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఎస్సే రైటింగ్, వక్తృత్వపు పోటీలు, క్విజ్ ఈ మూడు విభాగాల్లో ప్రతిభ కనబర్చి మడకశిర నియోజకవర్గం స్థాయికి మొదటి మూడు స్థానాల్లో వచ్చిన వారు మాత్రమే ఈ నెల 28న మడకశిరకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. ఇందులో మండల స్థాయికి ఎంపికైనవారు ఆదర్శ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ప్రవల్లిక మొదటి స్థానం, జడ్పిహెచ్ఎస్ ఇరిగేపల్లి స్కూల్ 9వ తరగతి చదువుతున్న నవ్య 2వ స్థానం, జడ్పిహెచ్ఎస్ ఇనగలూరు 10వ తరగతి చదువుతున్న భువన మూడవ స్థానం సాధించినట్లు తెలిపారు. ఐదు మండలాల నుంచి 15 మంది తిరిగి పోటీలు పెట్టి ఇందులో ఒకరిని మాత్రం ఎంపిక చేస్తారు. అమరావతి అసెంబ్లీకి స్టూడెంట్ ఎమ్మెల్యేగా పంపితే వారు 26-11-2025న ఎమ్మెల్యేగా వ్యవహరిస్తారని, అందులో ప్రతిభ కనబర్చిన వారిపట్ల ఎంఈఓలు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# రైతులు పండించే పంటల ఖర్చు ఎన్ఆర్ఇజీవై పథకం ద్వారా చెల్లించాలి

### - రాష్ట్రీయ కిసాన్ సంఘం అధ్యక్షులు నాగభూషణ రెడ్డి డిమాండ్

పావగడ, అక్టోబర్ 24 ప్రభాతవార్త

రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడులు కూడా చేతికందక అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని కొంతమంది రైతులు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారన్నారు రైతుల పంటలకు పెట్టుబడులకు, కూలీలకు ఎన్ఆర్ఈజీవై పథకం ద్వారా డబ్బులు చెల్లిస్తే రైతుకు భారం తగ్గుతుందని వలసలు కూడా నివారించవచ్చన్న అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. దీనితో వ్యవసాయం పైన రైతులకు ఆసక్తి పెరుగుతుందని ఆహార ఉత్పత్తి కూడా పెరుగుతుందన్నారు. ఇంతకుమునుపే ప్రధానమంత్రిగా కార్యాలయానికి కూడా దీనిపై లేఖ రాశానని తెలిపారు పావగడలో రైల్వే పనులను పర్యవేక్షించడానికి వచ్చిన కేంద్ర రైల్వే, జలవనరుల శాఖ మంత్రి వి సోమన్న కు కూడా వినతిపత్రాన్ని అందించినట్లు తెలిపారు దీనిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని అమలు చేయాలని ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.

# వైకాపా బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించండి

### రాష్ట్ర వైకాపాబీసీ విభాగపు ఉపాధ్యక్షుడు హాలుకూరు కాంత రాజు

అమరాపురం అక్టోబర్ 24 ప్రభాతవార్త



నాయకులతో చర్చిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో స్థానిక వైకాపా ముఖ్య నాయకులతో వైకాపా రాష్ట్ర బీసీ విభాగపు ఉపాధ్యక్షుడు హాలుకూరు కాంతరాజు శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తీసుకెళ్లి వైకాపా పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా వైకాపా అధినేత జగన్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని వైకాపా పార్టీ బలోపేతంపై స్థానిక మండల స్థాయినాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమం నందు వైకాపా మండల కన్వీనర్ త్రిలోక్నాథ్, వైకాపా సీనియర్ నాయకులు పేలుబండ ప్రసాద్, అమరాపురం నారాయణ, జెకె నరసింహమూర్తి, ఆటో తిప్పయ్య, నియోజకవర్గ వైకాపాఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న,మంజునాథ్, రామచంద్రప్ప, శంకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

# హంద్రీనీవా పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్సీ

అమరాపురం అక్టోబర్ 24 ప్రభాతవార్త



పనులు పరిశీలిస్తున్న దృశ్యం

అమరాపురం మండల పరిధిలో అలదపల్లి గ్రామ సమీపంలో జరుగుతున్న హంద్రీ నీవా కాలువ పనులను శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా హంద్రీనీవా కాలువ పనులను పరిశీలించడంతోపాటు జెసిబి ద్వారా పనుల త్రవ్వకాలను ప్రారంభించి, సత్వరమే పనులను పూర్తి చేయాలని ఈ సందర్భంగాసంబంధిత అధికారులతో చరవాణి ద్వారా సంప్రదించారు. ముఖ్యంగా డిసెంబర్ నెల లోపల అమరాపురం చెరువు కు హంద్రీనీవా కాలువల ద్వారా కృష్ణజలాలు అందించి శాశ్వత కరువు నివారణ చేయాలనే సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. దీని ద్వారా ప్రజలకు తాగునీరు సాగునీరు అందించడంతోపాటు శాశ్వతంగా త్రాగునీటి సమస్య లేకుండా కృషి చేయడానికిరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జలహారతికి అమరాపురంనకు విచ్చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు పి ఆర్ నరసింహమూర్తి, టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ లు పాండురంగప్ప, చంద్రప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ ముద్ద రాజు, జయన్న అశోక్, శివకుమార్ తదితరులుపాల్గొన్నారు.

# పుట్టపర్తిలో శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకలకు 10 కోట్లతో పలు అభివృద్ధి పనులు

### పనులు త్వరగా పూర్తి చేయాలిఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, అక్టోబర్ 24, ప్రభాతవార్త



ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి (ఫైల్ ఫోటో)

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతోత్సవాలు ఈ నవంబర్ 18 నుంచి ప్రారంభం కానున్నాయని, అప్పటిలోగా పనులు పూర్తి చేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సంబంధిత ప్రభుత్వ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. జయంతి ఉత్సవాలు సందర్భంగా రూ.10 కోట్లతో పుట్టపర్తి పట్టణంలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని శుక్రవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో 1కోటి 40 లక్షలతో పడమర గేటు రహదారి పనులు జరుగుతున్నాయని సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించినట్లు తెలిపారు. అదేవిధంగా మున్సిపాలిటీ నిధులతో డ్రైనేజీ మోటార్ల రిపేరీ, సుందరీకరణకు, శానిటేషన్ కు రూ.70 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా డి ఎం ఎఫ్ నిధులు రూ.75లక్షలు, మున్సిపాలిటీ జనరల్ ఫండ్ ద్వారా 30 లక్షలు,స్పెషల్ గ్రాంట్ ద్వారా 48 లక్షలతో పట్టణంలో సుందరీకరణ కోసం నిధులు వెచ్చించనునట్లు తెలిపారు. ఇప్పటికే జాయ్ లుక్కాస్ జ్యువెలరీ సిఎస్ఆర్ నిధులతో పుడా చిల్డ్రన్ పార్క్ అభివృద్ధి పనులను చేపట్టామన్నారు.మరో రూ.20 లక్షలతో పట్టణంలో వీధిలైట్లు ఏర్పాట్లు చేపట్టినట్టు తెలిపారు. పుట్టపర్తి మున్సిపాలిటీలో బీటీ రహదారుల నిర్మాణానికి రూ. 4కోట్లు నిధులు మంజూరైనట్లు తెలిపారు. అంతేకాకుండా సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ సహకారంతో పుట్టపర్తి మున్సిపాలిటీ లో ఒక కోటి 16 లక్షలతో సీసీ కెమెరాలు, డ్రోన్లు ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. వేడుకలకు హాజరయ్యే భక్తులకు అన్ని మౌలిక వసతులను కల్పించే విధంగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుందని పుట్టపర్తి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు సక్రమంగా నిర్వహించేలా చూస్తామన్నారు. మరో 20 రోజుల్లో అన్ని పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.

# ఆదర్శపాఠశాలను ఆకస్మిక తనిఖీచేసిన డిప్యూటీ డిఈఓ. మల్లారెడ్డి

శెట్టూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త



రికార్డులను పరిశీలిస్తున్న డిప్యూటీ డిఈఓ

మండల కేంద్రంలోగల స్థానిక ఆదర్శ పాఠశాలను శుక్రవారం డిప్యూటీ డీఈఓ మల్లారెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదవిద్యార్థులు చదువుకొనిఉన్నత స్థాయికి ఎదగాలనే సంకల్పంతోవిద్యకోసం ప్రభుత్వం కోట్లు వెచ్చించి త్రాగే నీళ్లతో మొదలుకొని తినే భోజనము వరకు నాణ్యమైనవిగా అందిస్తోంది కావున విద్యార్థులను నైపున్యంగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులకే ఉంటుంది కావున ఉపాధ్యాయులు శ్రద్ధచూపి విద్యార్థులనుఉన్నత స్థాయికి ఎదిగేలాకృషి చేయాలన్నారు.

# పశువుల సంచారాలతో ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు

సోమందేపల్లి అక్టోబర్ 24 ప్రభాతవార్త



రోడ్లపై పశువుల సంచారాలతో వాహనదారులకు ఇబ్బందులు

మండల కేంద్రంలోని వివిధ ప్రధాన రహదారులలో పశువుల సంచారాలతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులకు గురి అవుతున్నారు పశువుల వలన ఇబ్బందులను తొలగించే నాథుడే లేడా అంటూ ఇటు ప్రజలు అటు వాహనదారులు వాపోతున్నారు పట్టణంలో పలువురు పశువులను తీసుకొచ్చి ఊరిలో వదిలేయడం వారికి అవసరం ఉన్నప్పుడు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు అయితే వీటి వలన గ్రామంలో చాలా ఇబ్బందులకు గురికావడం అనేక ప్రమాదాలు సైతం జరగడం పలుమార్లు ఆవుల యాజమాన్యులకు తెలియజేసిన ఎడచేవన పెట్టడం ఎంతవరకు సమంజసమని వీటివలన ప్రాణాల సైతం పోతున్నాయని అనేక ప్రమాదాలు గ్రామంలో ఎదుర్కోవాల్సిన పరిస్థితి దాపరిస్తుందని వీటిపై సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి ఈ ప్రమాదాలను ప్రజల ఇబ్బందులకు గురికాకుండా చూడాలని ప్రజలు, వాహనదారులు కోరుకుంటున్నారు.

# డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం శిబిరం

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ హర్షలత

కళ్యాణదుర్గం పట్టణంలోని ఎస్ వి జి ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపల్ హర్షలత ఆధ్వర్యంలో జాతీయ సేవ పథకం ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశారు.ఏడు రోజులపాటు ఈ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ శిబిరాల్లో సామాజిక అంశాలపై అవగాహన కల్పించడం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు శ్రీధర్ ,రవిశంకర్, కళాశాల సిబ్బంది ,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూరు కోట్లతో 132 కెవి సబ్ స్టేషన్ మంజూరు

### - స్థల పరిశీలన చేస్తున్న ఏడి, జడ్పిటిసి

అగళి, అక్టోబర్ 24 ప్రభాతవార్త



స్థల పరిశీలన చేస్తున్న జడ్పిటిసి, ఏడి

ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామిలు చొరవతో మండల పరిధిలోని ఇనగలూరు గ్రామ సరిహద్దులో 132/33కెవి విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు అందని జడ్పిటిసి, కన్వీనర్ తిప్పేస్వామి తెలిపారు. ఈ సబ్ స్టేషన్ నిర్మాణానికి రూ.50 కోట్లు మంజూరు అయ్యాయని, మండలంలో లో ఓల్టేజి సమస్య వల్ల తాగునీటి, సాగునీటికి అటు రైతులు, ఇటు ప్రజలు ఇబ్బంది పడకూడదని విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేశారు. ట్రాన్స్‌కో ఏడి రఘు, ఏఈలు జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి తదితరులు స్థల పరిశీలన చేశారు.

# ఉర్దూ స్కూల్లో...70 మంది విద్యార్థులకు డైరీలు

### -మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి ఆధ్వర్యంలో పంపిణీ

గోరంట్ల, అక్టోబర్ 24 ప్రభాతవార్త



డైరీలు పంపిణీ చేస్తున్న మండల కన్వీనర్

గోరంట్ల పట్టణంలోని ప్రభుత్వ ఉర్దూ హైస్కూల్లో 70 మంది విద్యార్థులకు మంత్రి సవితమ్మ తన నాన్న పేరిట స్థాపించిన ఎస్ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి చేతుల మీదుగా డైరీల పంపిణీ కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ఆవరణలోని ప్రత్యేక సమావేశ భవనంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్‌తో పాటు స్కూల్ కమిటీ చైర్మన్ అజంతుల్లా, నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచు నరేష్, మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి, ఉమర్‌ఖాన్, ఉత్తమరెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మినారాయణ, కక్కల రఘునాథరెడ్డి, వార్డు మెంబర్ లక్ష్మి నాగరాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాంద్‌బాషా, పసుపులేటి శ్రీనివాసులు, సుబ్బరాయుడు, సింగిల్ విండో డైరెక్టర్ నబిర సూల్ తదితరుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి మాట్లాడుతూ విద్యార్థులకు విజ్ఞానం పెంచాలన్న లక్ష్యంగా మంత్రి సవితమ్మ సొంత చారిటబుల్ ట్రస్ట్ ద్వారా డైరీలను నియోజకవర్గ వ్యాప్తంగా విద్యార్థులకు ఉచితంగా అందజేస్తున్నారని గుర్తు చేశారు. అనంతరం పాఠశాల సంబంధించిన 8, 9,10 తరగతులకు చెందిన దాదాపు 70 మంది విద్యార్థులకు టిడిపి నాయకుల చేతుల మీదుగా డైరీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫైరోజ్, ఉస్మాన్, ఖలీమ్, సుబహన్, సురేష్, విజి, పాల్గొన్నారు.

# పరిష్కార వేదికలోనే...విద్యుత్ సమస్యలు పరిష్కారం

### -పాల్గొన్న ట్రాన్స్‌కో ఈఈ శివరాం, ఎస్ఈ సంపత్

గోరంట్ల, అక్టోబర్ 24 ప్రభాతవార్త



రైతుల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు

గోరంట్ల పట్టణంలోని విద్యుత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఉన్నత అధికారులు ఈఈ శివరాం, ఎస్ఈ సంపత్‌కుమార్, స్థానిక ఏఈ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రత్యేక ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా దాదాపు రైతుల నుండి పది ఫిర్యాదులు అందాయి. వీటిలో ముఖ్యంగా ఏర్పాటు చేసిన నూతన ట్రాన్స్‌ఫార్మర్లకు సర్వీస్ నెంబర్లు త్వరగా ఇవ్వాలని, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ సర్వీసు నెంబర్లకు ఆధార్ నమోదు విషయాల పొరపాట్లున్నాయని వాటిని సరి చేయాలని రైతులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే వచ్చిన పది ఫిర్యాదుల్లో 8 ఫిర్యాదులను అధికారులు అక్కడికక్కడే పరిష్కరించగా రెండు ఫిర్యాదులకు మాత్రం కొంత సమయం పడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌పై బురద చల్లడం మంచి పద్ధతి కాదు - వైకాపా నేతలు

లేపాక్షి, అక్టోబర్ 24 ప్రభాతవార్త



మాట్లాడుతున్న వైకాపా నాయకులు

మండల కేంద్రమైన లేపాక్షిలో శుక్రవారం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై టిడిపి నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలను వైకాపా మండల కన్వీనర నిస్సార్‌అహమ్మద్, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, మైనార్టీ సెల్ కార్యదర్శి అమానుల్లా ఖండించారు. ముఖ్యమంత్రిగా వున్న సమయంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని గ్రామాల్లోనూ అర్హులందరికీ సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. అటువంటి వ్యక్తిపై టిడిపి నేతలు స్థాయిని మరిచి జగన్‌ను విమర్శించడం మంచి పద్ధతి కాదన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా ఎవరిని అడిగినా సంక్షేమ పథకాలు ఏ విధంగా అమలయ్యాయో చెబుతారన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావడం లేదని వాటిపై దృష్టి సారించాలని టిడిపి నేతలకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రమేష్‌రెడ్డి, మల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

# రబీలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు 19, 520 క్వింటాళ్ల రాయితీ విత్తనాల కొరకు ప్రతిపాదన

### జిల్లా వ్యవసాయ అధికారి వి. రాము నాయక్

పుట్టపర్తి(కలెక్టరేట్) , అక్టోబరు 24, ప్రభాతవార్త

జిల్లాలో ఖరీఫ్ సీజన్లో నెలకొన్న వర్షాభావాన్ని దృష్టిలో ఉంచుకొని.. జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ సూచనల మేరకు రబీ సీజన్లో ప్రత్యామ్నాయ పంటల సాగుకు 19520 క్వింటాళ్ల రాయితీ విత్తనాల కొరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఇటీవల ప్రతిపాదనలు సమర్పించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి వి. రాము నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మండలాల వారీగా ఉలువలు, పెసలు, అలసందలు, మినుములు రాయితీతో జిల్లాకు కేటాయించడానికి వ్యవసాయ శాఖ కమిషనర్ కు ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. సదరు ప్రతిపాదనలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం వారు కూడా ధ్రువీకరించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆమోదం లభించిన పిదప ప్రత్యామ్నాయ పంటల రాయితీ విత్తనాలు జిల్లాకు అందుతాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

# ప్రజా ఉద్యమం ర్యాలీని విజయవంతం చేయండి

### -వైఎస్ఆర్‌సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి

గుంతకల్లు, అక్టోబర్ 24 ప్రభాతవార్త



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఈ నెల 28న తలపెట్టిన ప్రజా ఉద్యమం ర్యాలీని విజయవంతం చేయాలని వైఎస్ఆర్‌సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే వైవిఆర్ క్యాంప్ కార్యాలయంలో ర్యాలీకి సంబంధించిన పోస్టర్లను పార్టీ శ్రేణులతో కలిసి ఆమె ఆవిష్కరించారు. అనంతరం నైరుతిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడానికి పూనుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. కళాశాలలు ప్రైవేటీకరణ అయితే నిరుపేద మెడికల్ విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుందన్నారు. అధిక ఫీజులు చెల్లించలేక వైద్య విద్యకు దూరమవుతారన్నారు. ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణకు లభిస్తున్న ప్రజాదారణ చూస్తుంటే రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. అబద్ధపు హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం రాబోయే రోజుల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ర్యాలీకి వైసిపి నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలిరావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఖలీల్, ఉపాధ్యక్షులు తిమ్మప్ప, ఎస్‌సి సెల్ జిల్లా కార్యదర్శి బాబన్న, కౌన్సిలర్లు సుమో బాష, జెసిబి చాంద్, పార్టీ సీనియర్ నాయకులు నూర్ నిజామీ, బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు రంగనాయకులు, ఎస్‌టి సెల్ నాయకులు గోవిందునాయక్, సోషల్ మీడియా నియోజకవర్గం ఇన్‌చార్జ్ పాటిల్ జయరామిరెడ్డి, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు అబ్దుల్‌బాసిత్, నాయకులు వీరేష్, బాబురావు, కొనకొండ్ల అంజి, యల్లప్ప, వెంకటేష్‌నాయక్, షాబుద్దీన్, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అవుట్ పోస్ట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

గుంతకల్లు, అక్టోబర్ 24 ప్రభాతవార్త



పోలీస్ అవుట్ పోస్ట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పట్టణంలోని ట్రావెల్స్ బంగ్లా వద్ద నూతన పోలీస్ ఔట్ పోస్ట్‌ను శుక్రవారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో చేపలు, మటన్ మార్కెట్లు ఉండటం వల్ల నిరంతరం ఎక్కువ ట్రాఫిక్‌తో రద్దీగా ఉంటుందన్నారు. దీంతో ఇక్కడ ఒక అవుట్ పోస్ట్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుందని వార్డు ఇన్‌చార్జ్ అంజి అడగడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే, ఆయన సోదరుడు మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామిలను పోలీసులు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పోలీసులు పాల్గొన్నారు.

# ఈనెల 27న కదిరి ఆర్డీవో కార్యాలయంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం

### హాజరుకానున్న జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ లు

పుట్టపర్తి(కల్చరల్), అక్టోబరు 24, ప్రభాతవార్త

ప్రతి సోమవారము నిర్వహించే ప్రజా సమస్యలు పరిస్కారవేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమాన్ని ఈ నెల 27 న కదిరి డివిజన్ రెవెన్యూ డివిజనల్ అధికారి (కదిరి ఆర్డీవో) కార్యాలయములో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా ఎస్పి ఎస్ సతీష్ కుమార్ కూడా హాజరవుతారని పేర్కొన్నారు. సదరు కార్యక్రమమునకు డివిజన్ నందు సంబందిత మండల అధికారులు, మరియు ఎస్వెచ్వోలు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.ఈ కార్యక్రమానికి కదిరి డివిజన్ పరిధిలోని ప్రజలు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టర్ కు సమర్పించి సమస్యలు పరిష్కరించుకోవచ్చునని, ప్రజలు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలనికోరారు. అలాగేప్రతి సోమవారం జిల్లాకేంద్రం పుట్టపర్తి కలెక్టరేట్‌నందు జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమం యధావిధిగా జరుగుతుందని, జిల్లాఅధికారులు అందరూకూడా తప్పనిసరిగా హాజరు కావాలనిఅన్నారు. అదేవిధంగా మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి యధావిధిగా విజ్ఞప్తులు స్వీకరిస్తారని చెప్పారు. అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా "meekosam.ap.gov.in" లో ఆన్లైన్‌ద్వారాకూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏదశలోఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్‌ఫ్రీనెంబర్ 1100ను సంప్రదించి తెలుసుకోవచ్చన్నారు.

# ఘనంగా పవన్‌కుమార్‌గౌడ్ జన్మదిన వేడుకలు

గుంతకల్లు, అక్టోబర్ 24 ప్రభాతవార్త



విద్యార్థుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి, యువ నాయకులు పవన్‌కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్ లో నాయకులు, శ్రేయోభిలాషులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# గుత్తిలో కమాండ్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు

గుత్తి, అక్టోబర్ 24 ప్రభాతవార్త



మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతున్న దృశ్యం

అల్పపీడనంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలకు అత్యవసర సేవలు అందించేందుకు మున్సిపల్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పాతబడిన ఇళ్లలో ఉండరాదని, విద్యుత్ స్తంభాల సమీపంలోకి వెళ్ళరాదన్నారు. ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసర సహాయం కోసం హెల్ప్ లైన్ ఫోన్ నెంబర్ 9100986901కు సంప్రదించాలని కమీషనర్ విజ్ఞప్తి చేశారు.

# ధర్మవరం రైల్వే అభివృద్ధి దిశగా కొత్త అడుగులు ..

### -అండర్ బ్రిడ్జ్ నీటి సమస్యకు నవంబర్‌లో శాశ్వత పరిష్కారం- రైల్వే అధికారులు హామీ

ధర్మవరం రూరల్‌అక్టోబర్ 24 ప్రభాతవార్త



రైల్వే సమస్యలపై అధికారులతో హరీష్ బాబు

ధర్మవరం రైల్వే స్టేషన్‌లో శుక్రవారం సాయంత్రం రైల్వే శాఖ ఆధ్వర్యంలో రైల్వే సంవాద్ కార్యక్రమం ఘనంగా జరిగింది. స్థానిక ప్రజలతో పాటు రైల్వే అధికారులు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల పలు ముఖ్యమైన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు సమస్యలను ఉద్దేశ్చి హరీష్ బాబు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గాంధీనగర్, శాంతినగర్, గుట్టకిందపల్లి, ఎల్3, ఎల్4 కాలనీల పరిసర ప్రాంతాల్లో అండర్ బ్రిడ్జలలో వర్షాకాలంలో నీటి నిల్వ కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నరుఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఎల్3, ఎల్4 కాలనీలకు బ్రిడ్జ్ యాక్సెస్ నిర్మాణం స్టేషన్ పరిధిలో కోచ్ మోడల్ రెస్టారెంట్, షాపింగ్ కాంప్లెక్స్, అలాగే 5వ ప్లాట్‌ఫారమ్ వద్ద టికెట్ బుకింగ్ పాయింట్ ఏర్పాటు చేయాలని సూచించారు. హరీష్ బాబు ప్రతిపాదనలకు ప్రతిస్పందిస్తూ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ మనోజ్ సీనియర్ డివిజనల్ ఇంజనీర్ కోఆర్డినేషన్ శ్రీనివాస్ మాట్లాడుతూ నవంబర్ నెల ఆఖరికి అండర్ బ్రిడ్జలలో నీటి నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకొస్తామని తెలిపారుస్టేషన్ మేనేజర్ చల్లా నరసింహనాయుడుఆధ్వర్యంలో సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు జరిగిన ఈ సమావేశంలో అధికారులు అమృత్ భారత్ స్టేషన్ స్కీం కింద జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సదుపాయాల విస్తరణ, అప్రోచ్ రోడ్ల మెరుగుదల, ఆర్చ్ నిర్మాణం వంటి అంశాలపై సమగ్ర వివరాలు అందించారు అధికారులు ప్రజల సూచనలను స్వీకరించి ధర్మవరం రైల్వే స్టేషన్ అభివృద్ధిని మరింత వేగవంతం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజా సమస్యలకు తక్షణ స్పందన ఇవ్వడానికి రైల్వే శాఖ కట్టుబడి ఉందని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ నరసింహనాయుడు, చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ గోనుగుంట్ల సూర్యనారాయణ, రిటైర్డ్ కమర్షియల్ సూపరింటెండెంట్ మనోహర్ గుప్తా, ఆర్‌పిఎఫ్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు, చీఫ్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ, డాక్టర్ నరసింహులు, డి.ఆర్.యు.సి.సి. ఎక్స్ మెంబర్ బండి రాము, కమర్షియల్ సూపర్వైజర్ ముద్దన్న, ఎలక్ట్రికల్ ఇంజనీర్ కిరణ్ కుమార్, చీఫ్ ట్రావెలింగ్ ఇన్‌స్పెక్టర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

25-10pg10FAR.qxd:25-10pg10FAR.qxd 25/10/25 11:14 PM Page 1



# ఓటమిపై అంతర్మథనం





## ఫీల్డింగ్‌తో భారత్ ఔట్

### రాహుల్, సిరాజ్, అక్షర్ భారీ తప్పిదాలు

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో ఆడిలైడ్ ఓవల్‌లో జరిగిన రెండో వన్డేలో భారత బ్యాటర్లు పేలవ ప్రదర్శన చేసి నిరాశపరిచినా, ఫీల్డింగ్ వైఫల్యాలు టీమిండియా పరాజయానికి ప్రధాన కారణంగా నిలిచాయి. ఓటమిపై బిసిసిఐ అంతర్మథనం చేస్తోంది. ఈ మ్యాచ్‌లో కీలక ఆటగాళ్లైన కెఎల్ రాహుల్, మహ్మద్ సిరాజ్, అక్షర్ పటేల్ వంటి సీనియర్లు చేసిన ఘోర తప్పిదాలు ఆసిస్‌కు అనుకూలంగా మారాయి. ఈ ముగ్గురు ఆటగాళ్లు చేజార్చిన కీలకమైన క్యాచ్‌లు, రన్‌అవుట్ వల్ల ఆస్ట్రేలియా విజయం సులభమై భారత్ సిరీస్ కోల్పోవడానికి కారణమైంది. ఆసిస్ లక్ష్య ఛేదనలో ఆ జట్టు టాప్ ఆర్డర్ బ్యాటర్ మ్యాథ్యూ షార్ట్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించాడు. అయితే, అతనికి భారత ఫీల్డర్ల నుండి పదే పదే లైఫ్ లభించింది. ఆసిస్ ఇన్నింగ్స్ 16వ ఓవర్‌లో నితీశ్ వేసిన బంతికి, పాయింట్ ఏరియాలో ఉన్న అక్షర్ పటేల్ మ్యాథ్యూ షార్ట్ క్యాచ్‌ను నేలపాలు చేశాడు. ఆ సమయంలో షార్ట్ కేవలం 24 రన్స్‌కే ఆడుతున్నాడు. ఒకవేళ ఆ క్యాచ్ పట్టుకుని ఉంటే, మ్యాచ్ భారత్ వైపు మొగ్గు చూపడానికి వీలుండేది. అలాగే సీనియర్లు కెఎల్ రాహుల్, మహ్మద్ సిరాజ్ కూడా ఫీల్డింగ్‌లో నిరాశపరిచారు. 29వ ఓవర్‌లో వాషింగ్టన్ సుందర్ బౌలింగ్‌లో మరోసారి మ్యాథ్యూ షార్ట్ అవుట్ అయ్యే అవకాశం వచ్చింది. పాయింట్ వద్ద నిలబడి ఉన్న సిరాజ్ ఇది చాలా సులభమైన క్యాచ్ అయినప్పటికీ దానిని చేజార్చాడు. ఈతప్పిదమే టీమిండియాకు భారీ నష్టాన్ని కలిగించింది. ఒకానొకసమయంలో మ్యాథ్యూ షార్ట్‌ను రన్‌అవుట్ చేసే అవకాశం కూడా భారత్‌కు వచ్చింది. మ్యాట్ రెన్‌షా మొదటి పరుగు తీస్తున్నప్పుడు అతనికి, షార్ట్‌కుమధ్య పరుగుల విషయంలో గందరగోళం ఏర్పడింది. కానీ రాహుల్ స్ట్రైకర్‌ఎండ్‌లో బంతిని సేకరించడానికి కూడా రాలేదు. దీంతో షార్ట్‌కు మరోలైఫ్ వచ్చింది. మ్యాథ్యూ, షార్ట్ (74) చివర్లో బ్యాటింగ్ చేసిన కొనోలి, ఓవెన్ ఈ అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకున్నారు. ఫీల్డింగ్ మెరుగ్గా ఉండి ఉంటే, ఈ మ్యాచ్ ఫలితం భారత జట్టుకు అనుకూలంగా వచ్చే అవకాశం ఉండేది. ఇలా ఈ మ్యాచ్‌లో టీమ్ ఇండియా మొత్తం 3 క్యాచ్‌లు, ఒక రన్‌అవుట్‌ను చేజార్చింది.

## ఫ్రెంచ్ ఓపెన్‌లో రోహాన్-శివాని ఓటమి



**న్యూఢిల్లీ:** ఫ్రెంచ్ ఓపెన్‌లో భారత జట్టు నిరాశతో ప్రచారాన్ని ముగించింది. సెస్సన్‌సెవిగ్నేలో జరిగిన మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో, రోహన్ కపూర్-గద్దె రుత్విక శివాని కూడా స్థానిక ఫేవరెట్‌లు థామ్ గిక్వెల్ మరియుడెల్ఫిన్ డెల్రూతో మూడు గేమ్‌ల పోరాటం తర్వాత నిష్క్రమించారు. భారత జంట మొదటి గేమ్‌ను 23-21 తేడాతో గెలిచినా కానీ ఆ జోరును కొనసాగించలేకపోయింది. చివరికి 23-21, 8-21, 17-21 తేడాతో ఓడిపోయింది. టోర్నమెంట్‌లో ముందుగా ఓడిపోయిన భారత అగ్రశ్రేణి పురుషుల డబుల్స్ జోడీ చిరాగ్ శెట్టి-రాంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్ నిష్క్రమంచింది. అలాగే మహిళల సింగిల్స్ ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో ప్రపంచ 2వ ర్యాంక్ క్రీడాకారిణి చైనాకు చెందిన వాంగ్ జియీ చేతిలో ఓడిపోయి భారత షట్లర్ ఉన్నతి హుడా ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ 750 నుండి నిష్క్రమించింది. 39 నిమిషాల పాటు జరిగిన పోటీలో 14-21, 11-21 తేడాతో ఓడిపోయిన 18 ఏళ్ల భారత క్రీడాకారిణి రెండవ సీడ్ క్రీడాకారిణి వేగం మరియు ఖచ్చితత్వాన్ని సమం చేయడం కష్టమైంది. మునుపటి రౌండ్లలో ఆశావహుల మెరుపులను ప్రదర్శించిన హుడా, వాంగ్‌యొక్క స్థిరమైన షాట్‌మేకింగ్, కోర్టు నియంత్రణకు వ్యతిరేకంగా పోరాడటంలో వైఫల్యం చెందింది. ఈ సంవత్సరం ప్రారంభంలో సింగపూర్ ఓపెన్‌లో జరిగిన మ్యాచ్ తర్వాత, వాంగ్ చేతిలో హుడా వరుసగా ఇది రెండో ఓటమి. ఈ మ్యాచ్‌లో ఒక గేమ్ గెలిచి, తదుపరి ఆ మ్యాచ్‌లో పరాజయం చెందింది.

## భారత్‌లో జరిగే హాకీ వరల్డ్‌కప్ నుంచి పాక్ ఔట్



**న్యూఢిల్లీ:** భారత్‌లో జరగనున్న జూనియర్ హాకీ వరల్డ్ కప్ నుంచి పాకిస్థాన్ వైదొలగినట్లు అంతర్జాతీయ హాకీ ఫెడరేషన్ ధృవీకరించింది. నవంబరు 28 నుంచి డిసెంబర్ 28వ తేదీ వరకు జూనియర్ హాకీ వరల్డ్‌కప్ జరగాల్సి ఉన్నది. /0258దేశంలోని చెన్నై, మధురై వేదికల్లో ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి. అయితే పాకిస్థాన్ తప్పుకున్న నేపథ్యంలో ఆ స్థానంలో మరో జట్టును ప్రకటించనున్నట్లు హాకీ ఫెడరేషన్ పేర్కొన్నది. వాస్తవానికి టోర్నీలోని గ్రూప్ బీలో పాకిస్థాన్ ఉన్నది. ఆ గ్రూపులోనే భారత్, చిలీ, స్విట్జర్లాండ్ దేశాలు ఉన్నాయి. కాగా భారత్‌లో జరుగుతున్న టోర్నీల నుంచి పాకిస్థాన్ వైదొలగడం ఇదే రెండో సారి. గతంలో బీహార్‌లోని రాజ్‌గిర్‌లో జరిగిన పురుషుల ఆసియా కప్ తర్వాత పాకిస్తాన్ భారతదేశంలో ఇప్పుడు మరోసారి టోర్నీ నుండి తప్పుకుంది. ఇటీవల మెన్స్ ఆసియాకప్ నుంచి కూడా పాక్ టీమ్ తప్పుకున్నది. బీహార్‌లోని రాజ్‌గిర్‌లో ఆ టోర్నమెంట్ ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ ఏడవ తేదీ వరకు జరిగింది. పెహల్గామ్ ఉగ్రదాడి తర్వాత రెండు దేశాల మధ్య క్రీడా సంబంధాలు బలహీనపడిన విషయం తెలిసిందే. జూనియర్ హాకీ వరల్డ్‌కప్ నుంచి పాకిస్థాన్ తప్పుకున్న విషయంపై తమకు సమాచారం లేదని హాకీ ఇండియా పేర్కొన్నది. కాగా పాకిస్తాన్ హాకీ సమాఖ్య కార్యదర్శి రాణా ముజాహిద్ ఈ నిర్ణయాన్ని ధృవీకరించారు. ఇటీవల జరిగిన ఆసియా కప్ క్రికెట్ ఈవెంట్ భారతదేశం పాకిస్తాన్ పట్ల తీవ్ర భావోద్వేగాలను కలిగి ఉందని నిరూపించిందన్నారు. అలాగే ఇటీవల జరిగిన క్రికెట్ మ్యాచ్‌ల్లో భారత్ ఆటగాళ్ళు మా ఆటగాళ్లతో కరచాలనం చేయలేదని పేరొకన్నారు. అంతేకాకుండా మొహ్సిన్ నఖ్వీ నుండి ట్రోఫీని స్వీకరించడానికి భారత్ నిరాకరించిందని చెప్పారు.



## ఆసియా గేమ్స్‌లో.. కబడ్డీ డబుల్ గోల్డ్

### టైక్వాండో, అథ్లెటిక్స్‌లో డబుల్ కాంస్యం

**న్యూఢిల్లీ:** ఆసియా యూత్ గేమ్స్‌లో భారత కబడ్డీ జట్లు స్వర్ణం, ట్రాక్ అండ్ ఫీల్డ్ మెరుపులు మెరిపించాయి. భారత కబడ్డీ జట్లు డబుల్ స్వర్ణాలు సాధించగా, టైక్వాండో మరియు అథ్లెటిక్స్ చారిత్రాత్మక పతకాలను జోడించాయి. ఈ రోజుతో 10 పతకాలతో (2 స్వర్ణాలు, 3 రజతాలు, మరియు 5 కాంస్యాలు)లతో భారత్ ముగించింది. మొత్తం పతకాల పట్టికలో ఐదవ స్థానానికి చేరుకుంది. కబడ్డీలో మహిళల, పురుషుల జట్లు స్వర్ణాలు సాధించాయి. బాలుర జట్టు ఉత్కంఠభరితమైన ఫైనల్‌లో ఇరాన్‌ను 35-32 తేడాతో ఓడించి గేమ్స్‌లో రెండు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు సాధించింది. అలాగే బాలికల జట్టు ఆధిపత్య ప్రదర్శన చేసి, ఫైనల్‌లో ఇరాన్‌ను 75-21 తేడాతో ఓడించి టాప్ పోడియం ఫినిషింగ్‌ను కైవసం చేసుకుంది. మరోపక్క టైక్వాండో, అథ్లెటిక్స్ చారిత్రాత్మక పతకాలు లభించాయి. దేబాసిష్ దాస్ టైక్వాండోలో దేశం తరపున తొలి పతకాన్ని గెలుచుకుంది. బాలుర వ్యక్తిగత గుర్తింపు పొందిన పూమ్సే విభాగంలో కాంస్యం. ఆ తర్వాత వెంటనే, యశ్విని సింగ్, శివాంషు పటేల్ మిక్స్‌డ్ జోడీ మరో కాంస్య పతకాన్ని సాధించింది. ఇది భారతదేశం రెండవ టైక్వాండో పతకాన్ని నమోదు చేసింది. ట్రాక్‌లో బాలికల 100 మీటర్ల హార్డిల్స్‌లో శౌర్య అంబురే రజతం గెలుచుకుంది, 13.73 సెకన్లలో కొత్త వ్యక్తిగత ఉత్తమ సమయాన్ని నమోదు చేసింది, ఈ ఈవెంట్‌లో భారతదేశం తరపున రెండవ ట్రాక్ పతక విజేతగా నిలిచింది. ఫీల్డ్ ఈవెంట్లలో, జాస్మిన్ కౌర్ షాట్ పుట్‌లో 14.86 మీటర్ల వ్యక్తిగత ఉత్తమ త్రోతో కాంస్యం గెలుచుకుంది, ఈ పోటీలో భారత్ యొక్క మొట్టమొదటి ఫీల్డ్ పతకాన్ని సాధించింది.

## వరల్డ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్.. ప్రియా మాలిక్‌కు కాంస్యం



**న్యూఢిల్లీ:** ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ అండర్-23 విభాగంలో ప్రియా మాలిక్ పతకాన్ని దక్కించుకుంది. సెర్బియాలో జరిగిన 76 కిలోల కాంస్యంతో మహిళల ఫ్రీస్టైల్‌లో భారత పతకాల జాబితాను ప్రారంభించింది. అమెరికాకు చెందిన ఛాంపియన్ కైలీ వెల్కర్ చేతిలో తన తొలి రౌండ్ బౌట్‌ను కోల్పోయిన తర్వాత, ఆమె అద్భుతంగా పుంజుకుని కెనడాకు చెందిన నైలా బర్గెస్‌పై 10-0 తేడాతో తన రిపేచేజ్ బౌట్‌ను గెలుచుకుంది. ఆ తర్వాత, ఆమె కాంస్య పతక పోరులో మెక్సికోకు చెందిన ఎడ్నా జిమెనెజ్ విల్లాల్బాను 8-1 తేడాతో ఓడించి, అండర్ 20 వరల్డ్స్‌లో రజతం తర్వాత ఈ సంవత్సరంలో తన రెండవవయస్సు గ్రూప్ పతకాన్ని గెలుచుకుంది. మొత్తం మీద, ఈ ప్రియాకు ఇది ఆరవ ప్రపంచ పతకం. ఇప్పటికే ఆమె రెండు అండర్ 17 ప్రపంచ టైటిళ్లు, మూడు అండర్ 20 పతకాలు సాధించకగా, తాజాగా ఇప్పుడు ఒక అండర్ 23 పతకాన్ని కూడా కైవసం చేసుకుంది. ప్రియా ఈ సంవత్సరం సీనియర్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లలో కూడా పోటీ పడింది. కానీ పతకానికి ఒక్కటి మాత్రమే దూరంలో ఉంది.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot No. B-11, B-12, Industrial Estate, Anantapur.-515004. Phone:9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No.70088/97. Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.No. HSD/337/18-20 Air Surcharge: Delhi: 40 Ps.